జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 13 సంచిక 293 విశాఖపట్నం శుక్రవారం 09 జులై 2021 8 పేజీలు వెల : 5.00

## రాజకీయాలకు...
# నీటిని వాడుకోవద్దు:జగన్



రాయదుర్గం,జులై 08, ప్రజాపాలన ప్రతినిధి : నీటి విషయంలో రాజకీయాలు చేయడం సరికాదని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయదుర్గంలో ఏర్పాటు చేసిన రైతు సభలో సీఎం జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ రాష్ట్రంతోనూ విబేధాలు పెట్టుకునే ఉద్దేశం మాకు లేదని, అన్ని రాష్ట్రాలతో సఖ్యతగా ఉండాలనే కోరుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాజకీయాల్లో వేలుపెట్టలేదని ఈ సందర్భంగా సీఎం జగన్ గుర్తుచేశారు. తెలంగాణలో కొంతమంది మంత్రులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణ కలిస్తేనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అని.. ఏ ప్రాంతానికి నీటి వాటా ఎంతో అందరికీ తెలుసని సీఎం జగన్ అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ, తెలంగాణ, కేంద్రం కలిసి 2015 జూన్‌లో నీటి కేటాయింపులు జరిపియని సీఎం తెలిపారు. 881 అడుగుల నీటిమట్టం ఉంటేనే కానీ పోతిరెడ్డిపాడుకు నీళ్లు రావని, గత 20 ఏళ్లలో శ్రీశైలంలో 881 అడుగులకుపైగా నీళ్లు 20 నుంచి 25 రోజులకు మించి లేవని ఆయన చెప్పారు. తెలంగాణలో పాలమూరు-రంగారెడ్డి, డిండి, కల్వకుర్తి ప్రాజెక్ట్‌లకు 800 అడుగులలోపే నీళ్లు తీసుకుంటున్నారని సీఎం జగన్ అన్నారు. 796 అడుగుల వద్దే తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని, 800 అడుగుల్లోపు తెలంగాణ వాడుకున్నప్పుడు ఏపీ వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు.

**అయ్యా చంద్రబాబు ఆనాడు ఏం చేశావ్?**

అయ్యా చంద్రబాబు ఇవాళ మాటలు మాట్లాడుతున్నావు. అయ్యా? గతంలో మీరు ముఖ్యమంత్రిగా ఉన్నారు. అప్పుడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆనాడు తెలంగాణలో ప్రాజెక్ట్‌లు కడుతుంటే చంద్రబాబు గాడిదలు కాశారా ' అని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి, దిండి.. ఈ ఎత్తిపోతల ప్రాజెక్టులన్నీకూడా కడుతూ ఉంటే మీరు గాడిదలు కాస్తున్నారా? అని చంద్రబాబుని సీఎం జగన్ నిలదీశారు. రైతులు ఏ ప్రాంతంలో ఉన్నా రైతులేనని, రైతుల కోసం అందరూ కలిసి రావాలని సీఎం అన్నారు. నీటిని రాజకీయాలకు వాడుకోవద్దని సీఎం జగన్ సూచించారు.



### ఏడాదిలోగా రైతులకు సాగునీటి ఎద్దడిని పూర్తిగా తీరుస్తాం!

వైఎస్ఆర్ జిల్లా: చక్రాయపేట మండలంపై సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. వచ్చే ఏడాదిలోగా రైతులకు సాగునీటి ఎద్దడిని పూర్తిగా తీరుస్తామని ఆయన తెలిపారు. దూరదృష్టితో సీఎం జగన్ అనేక ప్రాజెక్టులను చేపట్టారని అన్నారు. అంతేకాకుండా విద్య, వైద్య రంగంలో సీఎం జగన్ అనేక మార్పులు తెచ్చారని వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు.

# రాగల రెండు రోజుల్లో వర్షాలు



అమరావతి, జులై 08, ప్రజాపాలన ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలను అమరావతిలోని వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఉత్తర కోస్తా ఆంధ్ర, యానాం, దక్షిణ కోస్తా ఆంధ్ర, రాయలసీమలో ఏ మేరకు వర్షాలు కురవబోతున్నాయో తన నివేదికలో వెల్లడించింది. ఆ వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

ఉత్తర కోస్తా ఆంధ్ర, యానాం :

శుక్రవారం ఉత్తర కోస్తా ఆంధ్రాలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు తోపాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు చాలాచోట్ల కురిసే అవకాశం ఉంది. భారీ వర్షాలు ఒకటి లేక రెండు **(మిగతా 2లో..)**

# జులై 31లోపు ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాలు..

అమరావతి, జులై 08, ప్రజాపాలన ప్రతినిధి :కరోనా మహమ్మారి విజృంభించిన నేపథ్యంలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పదో తరగతి, ఇంటర్ పరీక్షలను రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే తొలుత ఏపీ ప్రభుత్వం మాత్రం చివరి క్షణం వరకు పరీక్షలను నిర్వహించాలనే ఉద్దేశంతోనే ఉంది. కానీ.. సుప్రీం కోర్టు ఆదేశాలమేరకు పరీక్షలను రద్దు చేసిన విషయం తెలిసిందే. జులై 31లోపు పరీక్షా ఫలితాలను ప్రకటించాలన్న సుప్రీం ఆదేశాల మేరకు.. అంతలోపు పరీక్షలను నిర్వహించి, ఫలితాలను విడుదల చేయడం అసాధ్యమని భావించిన ఏపీ ప్రభుత్వం పరీక్షలను రద్దు చేసింది. ఇదిలా ఉంటే ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాలను ఏ ప్రతిపాదికన ఇవ్వనున్నారన్న దానిపై తాజాగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. **(మిగతా 2లో..)**

# ఏపీకి శాపంగా..
## రాజకీయ విబేధాలు..?



విజయవాడ, జులై 08, ప్రజాపాలన ప్రతినిధి :రాజకీయ వైరుధ్యాలు.. రాష్ట్రానికి శాపంగా మారాయా ? ఏపీ సీఎం.. జగన్.. అనుసరిస్తున్న వైఖరిపై మేధావులు అంటున్న మాట ఇది..! ఏపీలో జగన్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిపోయాయి. ఇప్పటి వరకు ఒక్క ప్రతిష్టాత్మక కంపెనీ కూడా రాష్ట్రానికి రాలేదు. పోనీ.. రాష్ట్ర ప్రభుత్వమైనా.. ఏ కంపెనీనైనా ఆహ్వానించిందా ? అంటే అది కూడా లేదు. ఇప్పటి వరకు చేసిందల్లా సంక్షేమం పేరిట పంపకాలే.. అంటున్నారు మేధావులు. నిజానికి ప్రజా సంక్షేమం కూడా రాష్ట్ర అభివృద్ధితోనే ముడి పడి ఉంటుంది. రాష్ట్ర ఆదాయం పెరిగితే.. ప్రజలకు మరింత సంక్షేమం చేసే అవకాశం లభిస్తుంది.అయితే.. ఈ కీలక సూత్రాన్ని తోసిరాజని.. జగన్ సర్కారు వేస్తున్న అడుగులు.. రాష్ట్ర భవితకు ప్రశ్నార్థకంగా మారాయి. పెట్టుబడులు వచ్చేందుకు గుదిబండగా పరిణమించాయి. గత చంద్రబాబు పాలనలో అనేక ప్రతిష్టాత్మక కంపెనీలను ఏపీకి ఆహ్వానించారు. ఈ క్రమంలో ఏటా జనవరిలో పెట్టుబడుల సదస్సును నిర్విరామంగా నాలుగేళ్లు కొనసాగించారు. వివిధ దేశాల ప్రముఖ కంపెనీలకు ఆహ్వానం పలికేవారు. దీంతో చాలా కంపెనీలు వచ్చాయి. వాటితో ఒప్పందాలు కూడా చేసుకున్నారు. ఈ క్రమంలోనే స్థలాలు, విద్యుత్.. నీరు.. వంటి విషయాల్లో ప్రభుత్వం రాయితీ ఇచ్చింది. ఆయా కంపెనీలు పనులు ప్రారంభిస్తే.. స్థానికంగా యువతకు ఉపాధి లభించి.. రాష్ట్రంలో ఆదాయం పెరుగుతుందని చంద్రబాబు భావించారు.అయితే బాబు చేసుకున్న ఒప్పందాలకు సంబంధించిన కంపెనీలు.. ప్రారంభానికి అడుగులు వేసే సరికి ప్రభుత్వం మారిపోయింది. బాబు దిగిపోయి.. జగన్ వచ్చారు. దీంతో అప్పటికే చేసుకున్న ఒప్పందాలను గౌరవించి.. ఆయా కంపెనీలను సంస్థలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాల్సిన జగన్.. నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారు. అదే సమయంలో కొందరు అమ్యామ్యాలకు కూడా చేతులు చాచారని.. వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో సదరు కంపెనీలు బిచాణా ఎత్తేస్తున్నాయి. మరి ఇలా జరుగుతున్న సమయంలో అసలు ఏం జరిగింది? అనేవిషయంపై దృష్టి పెట్టి.. వాటిని ఆపే బాధ్యత.. కొత్త కంపెనీలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత జగన్‌పై ఉంది.కానీ, జగన్ అలా చేయలేదు. ఎందుకంటే.. "అవన్నీ.. బాబు తెచ్చిన కంపెనీలు' ఇప్పుడు వాటిని బ్రతిమాలితే.. వాటికి రాయితీలు ఇస్తే.. తన ఇజ్జత్ ఏంటి? తన హయాంలో వచ్చాయని ఎవరు చెప్పుకొంటారు. రేపు పేరంతా.. బాబుకు వెళ్లిపోదా..? ఇదీ.. జగన్ ఆలోచన ఫలితంగా.. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చే అవకాశం లేకుండా పోగా.. ఉన్నవి కూడా పోతున్నాయి. ఈ రాజకీయ వివాదంలో అక్షరాలా నలిగిపోతోంది.. నవ్యాంధ్రే అంటున్నారు పరిశీలకులు.




## చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించే స్థాయికి...
# బహుజనులు ఎదగాలి
## కటికల శివభాగ్యరావు



విశాఖపట్నం 8 జూలై ప్రజాపాలన ప్రతినిధి : బహుజనులు కేవలం రిజర్వేషన్ కోసం కాకుండా చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్యరావు పిలుపునిచ్చారు. విశాఖపట్నం లోని పౌర గ్రంధాలయం లో విశాఖ పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో చర్చ కార్యక్రమం జరిగింది. **(మిగతా 5లో..)**






# రైతు దగా దినోత్సవ కార్యక్రమం



జగ్గయ్యపేట8జులై( ప్రజాపాలన )గౌరవరం గ్రామం వద్ద రైతు దగా దినోత్సవ కార్యక్రమంనిర్వహించారు.ఈకార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీ నెట్టెం రఘురాం మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య హాజరైనారు. ఈనందర్భంగాతాతయ్యమాట్లాడుతూ,1.రైతులను దగా చేసి రైతు దినోత్సవం నిర్వహించే అర్హత జగన్మోహన్ రెడ్డికి లేదు రైతు దినోత్సవం కాదు రైతు దగా దినోత్సవంగా జరపాలని,2.వరుస ప్రకృతి విపత్తులతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో విఫలమయ్యారు సంక్షోభంలో వ్యవసాయరంగం ఉండగా రైతు దినోత్సవం నిర్వహించే అర్హత జగన్మోహన్ రెడ్డికి లేదు,3.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలతో కోనసీమ రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితికి వచ్చారు,4.రైతులకు వేలకోట్ల రూపాయల సహాయం అందించామని జగన్మోహన రెడ్డి ప్రకటనలో అబద్ధం ప్రజలనుతప్పుదారిపట్టిస్తున్నారు,5. ఈ క్రాప్ బుకింగ్ లో నిర్లక్ష్యంతో 70 శాతం మంది రై తులు నష్టపోతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ నిలిపివేశారు,6. ధాన్యం కనీస మద్దతు ధర 1888 ఉండగా 1300 నుంచి 1400 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు,7. జగన్ రెడ్డి పాలనలో వ్య వసాయ ఓటర్లకు విద్యుత్తు మీటర్ల బిగింపుతో రైతు లకు ఉరితాడు బిగిస్తున్నారు,8. చంద్రన్న పాలన లో రైతు రుణమాఫీ 58.29 లక్షల మందికి 15,279 కోట్లు చెల్లింపు జగన్ రెడ్డి పాలనలో రైతు రుణమాఫీ రద్దు ,9. చంద్రన్న పాలన లో అన్నదాత సుఖీభవ కింద 15 ,000 ఒకే విడత చెల్లింపు – జగన్ రెడ్డి పాలనలో 13,5 00 ఇస్తామని చెప్పి మూడు దఫాలుగా 7500 మా త్ర మే చెల్లింపు చేశారు,10. రైతు భరోసా లబ్ధిదారులను కుదించేందుకు యత్నిస్తున్నారు, ఒక రేషన్ కార్డు లో ఇద్దరు అర్హులు ఉన్నా, ఒక్కరికే పెట్టుబడి సాయం అందిస్తామంటూ మెలిక పెట్టారు,11. వెబ్ లాండ్ లో భూమి వివరణలు సరిగా లేకపోయినా, జీఎస్టి చెల్లి స్తున్నా, లబ్ధిదారుడు అయిన యువరైతు చదువు కొనసాగిస్తున్న వారిని ఈ పథకం నుంచి మినహాయించారు,తెలుగుదేశం పార్టీ చేస్తున్న డిమాండ్లు,1. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలి పంటలకు కనీస మ ద్దతు ధర దక్కేలా చూడాలి,2. రైతు బకాయిలు వెంటనే విడుదల చేయాలి రైతు ఉత్పత్తులను ప్రభు త్వ మే కొనుగోలు చేయాలి,3. మోటర్ లకు మీటర్లు బి గించే పథకం రద్దుచేయాలి ,సాగునీటి ప్రాజెక్టులకు బ డ్జెట్ పెంచాలి ,కృష్ణా గోదావరి నీటి తాకట్టు పెట్టకుం డా కాపాడాలి,4. రైతు భరోసా లో కూడా అన్నదాత సుఖీభవ పథకం అలాగే పదిహేను వేలు ఇవ్వాలి రై తురుణమాఫీ బకాయిలు చెల్లించాలి,ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు కట్టా నరసింహారావు , ముల్లంగి రామకృష్ణారెడ్డి ,గద్దం ఏసుబాబు, అడుసు మల్లి ప్రభాకర్, కొఠారి సత్యనారాయణ ప్రసాద్, ముత్తవరపు వెంకటేష్ , సాధినీడు శేషగిరి, సయ్యద్ జాన్ భాష,బాణవతు బాలాజీ, చిన్నం బాబు,కన్నా నాగరాజు , వంశీ, పొట్ట పొంగు బాబురావు,ముక్కాల వర్మ, షేక్ ఉమ్మర్, ఇన్నమూరి రమేష్,సాదినీడు దనమూర్తి, ప ఠాన్ ఖాదర్, బొల్లు సాంబశివరావు,సోమల నాయక్, షేక్ కలాం,కసుకుర్తి దశరథ రామయ్య,నాగరాజు తది తరులు ఉన్నారు.

## జులై 31లోపు ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాలు..

(మొదటి పేజీ తరువాయి)

పదో తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో సాధించిన మార్కులను ఆధారంగా చేసుకొని 12వ తరగతి పరీక్షా ఫలితాలను విడుదల చేయనున్నారు. థియరీ పేపర్ మార్కుల కోసం.. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల నుంచి 70 శాతం వేయిటేజ్, 10వ తగరతిలో వచ్చిన మార్కుల నుంచి 30 శాతం వెయిటేజ్‌గా తీసుకొనున్నారు. ఇక ప్రాక్టికల్ పరీక్షలకు విషయానికొస్తే ఫస్ట్ ఇయర్‌లో వచ్చిన మార్కులను ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు అధికారికంగా తెలిపింది. ఇక జులై 31లోపు ఫలితాలను ప్రకటించాలని సుప్రీం ఆదేశించిన నేపథ్యంలో ఏపీ ఇంటర్మీడియట్ బోర్డ్ ఆ దిశలో అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే పరీక్షా ఫలితాలను ఏ ప్రాతిపాదికన విడుదల చేయాలన్నదానిపై ప్రభుత్వం హై పవర్ కమిటీని ఏర్పాటు చేసింది. ఇక ఈ ఏడాది దాదాపు 15 లక్షల మంది విద్యార్థులు పదో తరగతి, ఇంటర్ పరీక్షల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇదిలా ఉంటే.. కొత్త అకాడమిక్ ఆన్‌లైన్ తరగతులను జులై 12 నుంచి ప్రారంభించాలని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఇక ఆఫ్‌లైన్ తరగతులను ఆగస్టు 16 నుంచి ప్రారంభిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. మరి కరోనా థార్డ్ వేవ్ పొంచి ఉందని వార్తలు వస్తోన్న నేపథ్యంలో.. పాఠశాలల పునఃప్రారంభంపై క్లారిటీ రావాలంటే మరికొన్ని రోజులు చూడాల్సిందే.

## రాగల రెండు రోజుల్లో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

చోట్ల కురిసే అవకాశం ఉంది.`నివారం ఉత్తర కోస్తా ఆంధ్రాలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు తోపాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు చాలాచోట్ల కురిసే అవకాశం ఉంది. తీరం వెంబడి ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది.

## వాడవాడలా రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు

కంచికచర్లజులై8ప్రజాపాలన:దివంగత మహానేత డా క్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 72 వ జయంతి సందర్భంగా కంచికచర్ల పట్టణంలోని డాక్టర్ వైయస్ రాజశే ఖర్ రెడ్డి విగ్రహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మొండితోక అరుణ్



కుమార్ పూ లమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, పార్టీ నా యకులు కార్యకర్తలు ,అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు.

## పశువైద్యశాల భవనాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు



కంచికచర్లజులై 8 ప్రజాపాలన: నూతనంగా నిర్మించినపశు వైద్యశాల భవనాన్ని ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అందజేసిన వ్యవసాయ పరికరాలను స బ్సిడీపై రైతులకు ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్య క్రమంలో డిఆర్డిఓ పిడి ,కంచికచర్ల వ్యవసాయ మా ర్కెట్ యార్డ్ చైర్మన్ ,అధికారులు ,సర్పంచులు ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అభి మానులు పాల్గొన్నారు.

## నాడు- నేడు పనులు తనిఖీ చేస్తున్నాం:ఎం.డి.ఓ.




పెనుగంచిప్రోలుజులై8(ప్రజాపాలన)ప్రభుత్వ పాఠ శాలల అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ' మనబ డి నాడు – నేడు మొదటి ఫేజ్ పనులను మండల అ ధికారులుగా తనిఖీ చేస్తున్నామని ఎం. డి. ఓ. బి.రా జు తెలిపారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ (అ భివృద్ధి) వారి ఉత్తర్వుల మేరకు ఇప్పటివరకు ప్రభు త్వ పాఠశాలలో చేపట్టిన పనులను మండల అధికా రులు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించి వా టిపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందిస్తామని పే ర్కొన్నారు. మండలాధికారుల బృందానికి ఎం. డి. ఓ. బి.రాజు, తహశీల్దార్ డి.పద్మజ , శ్రీ లక్ష్మీ రెడ్డి , వ్యవ సాయ శాఖాధికారి. పద్మావతి,ఐసిడిఎస్ సూపరైజర్ శ్రీమతి కరీమా, శ్రీమతి బీబీజాన్, పర్యవేక్షకులుగా టీ ములు ఏర్పాటు చేసినట్లు ఎం.డి. ఓ. తెలిపారు. ఈ బృందాలు వారికి కేటాయించిన మండలంలోని పాఠ శాలలను తనిఖీ చేస్తారని పేర్కొన్నారు. అనంతరం ఎం.డి. ఓ. రాజు మండలంలోని కొనకంచి పాటశాల అభివృద్ధి పనులను సమీక్షించారు. అనంతరం జగ నన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా సన్నాహక ఏర్పా ట్లపై కొనకంచిస గ్రామ వీధులలో నడిచి స్వచ్ఛత పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పం చ్ గోనెల దేవి, పులి గంగాధర్,గ్రేడ్ 5 పంచాయితీ సెక్రటరీ, ఎం.పి.పి.స్కూల్ హెచ్.ఎం. రమా, ఇంజనీరిం గ్ అసిస్టెంట్ మోహన్ రెడ్డి, పి ఏ సి ఎస్ అధ్యక్షుడు కనగాల శ్రీనివాసరావు, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, టీచర్లు, పలువురు గ్రామస్తులు పాల్గొ న్నారు.

## పన్నులు రద్దుచేయాలని చిరు వ్యాపారులు ఆందోళన




నందిగామజులై8ప్రజాపాలన: నగర పంచాయతీ పరి ధిలో ఆశీలు పన్నులు వసూళ్ల తక్షణమే నిలుపుదల చేయాలని కోరుతూ హాకర్స్ సంఘం ఆధ్వర్యంలో చి రు వ్యాపారులు గురువారం నాడు నందిగామ నగర పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.కాఉఉటాక్టర్ ఇష్టం వచ్చిన రీతిలో వసూళ్ళు చేస్తున్నా రని ,కరోనాలో వ్యాపారాలే సాగక చస్తుంటే ఈ పన్ను లు ఎలా కట్టమని అన్నారు.ఈ సందర్భంగా కటారపు గోపాల్ మాట్లాడుతూ పట్టణంలో లేని విధంగా తోపు డు బండ్లు మరియు తట్ట, బుట్ట రోజువారీ కూలీలు వ ద్ద నుండి ముప్పై ఐదు రూపాయల పైబడి పన్నులు వసూలు చేస్తున్నారు గత నాలుగు రోజుల నుంచి ప్ర తిరోజు 35 రూపాయలు చొప్పున డబ్బులు వసూలు చేయడం వల్ల తాము ఏమి తిని బతకాలని ఆందోళ న వ్యక్తం చేశారు .నెలకు 750–1000/– తాము చెల్లిం చలేమని అన్నారు.తక్షణమే ఆశీలు పన్నులు నిలుపు దల చేయాలని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జ రుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హాక ర్స్ సంఘం నాయకులు కటారపు,గోపాల్ ,సయ్యద్ ఖాశీం,పూర్ణ ,ముకేష్,లాజర్ తదితరులుపాల్గొన్నారు

## కేసీఆర్‌తో ప్రగతిభవన్‌లో బిర్యానీ మీటింగ్‌లు పెట్టి న జగన్ ..

## నీటి వివాదాలను ఎందుకు పరిష్కరించ లేకపోతున్నాడు:మాజీ ఎమ్మెల్యే సౌమ్య




నందిగామజులై 8ప్రజాపాలన:గురువారం నాడు మా జీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యదేశం నేతలతో కలిసి కంచికచర్ల కీసర వద్ద రైతు నిరసన కార్యక్రమాన్ని చే పట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరెండే ళ్లలో రైతులకు జగన్ ఏం ఒరగబెట్టాడని రైతు దినో త్సవాలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఆరుగాలం కష్టప డి రైతాంగం పండించిన ధాన్యం డబ్బులు 3 వేల కో ట్లు పెండింగ్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం గాడిదలు కాస్తుం దాపెళ్ళాం పుస్తెలు తాకట్టు పెట్టి పంటలు పండిస్తు న్నారు. మీ దళారులే రైతు భరోసా కేంద్రాలు కట్టారు

రైతు పండించిన ధాన్యం బస్తాకు 7 కిలోలు తరుగు తీసున్నారు. సుబాబుల్ మీద చాలా బడాయి కబుర్లు చెప్పాడు జగన్ రెడ్డి5 వేలు ఇప్పిస్తానన్నాడు ఇవాళ నోరు ఎందుకు తెరవలేకపోతున్నారు ?రైతు దినోత్స వాలు అంటా దేనికి మీ రైతు దినోత్సవాలు. ఇవాళ రైతుల చేత ముందే వడ్డీ కట్టిస్తున్నావన్నారుపక్క రా ష్ట్రం ముఖ్యమంత్రి కృష్ణ జలాలు మావే అంటూంటే మీరు తాడేపల్లి రాజాప్రసాదంలో మీ 28 మంది ఎంపీ లు గడ్డి పికుతున్నారా ?ఆ రోజు సంతకాలు చేసిన జ లవనరుల అధికారి ఇవాళ నీ దగ్గర చీఫ్ సెక్రటరీ గా ఉన్నాడన్నారుఇది రైతు దినోత్సవం కాదు రైతు దగా దినోత్సవంఅన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 72 వ జయంతి



పెనుగంచిప్రోలు8జులై(ప్రజాపాలన)గురువారం రైతు బాంధవుడు, జలయజ్ఞ ప్రదాత, హరితంధ్రప్రదేశ్ సృష్టి కర్త మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రా జశేఖర్ రెడ్డి 72 వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ సామినేని ఉదయభాను ఆదేశాలతో పెనుగంచిప్రోలు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని హరి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు, ముందుగా విగ్రహనికి పూలమాల వేసి ని వాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో పెనుగంచి ప్రోలు మండల పార్టీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరావు, పెనుగంచిప్రోలు మేజర్ గ్రామం పంచాయతీ సర్పంచ్ శ్రీమతి వేల్పుల పద్మకుమారి, జిల్లా వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇంజం కేశవరావు, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల రవి కు మార్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ న రెడ్ల కిషోర్,రాష్ట్ర పూసల సంగం డైరెక్టర్ శ్రీమతి చేని కుమారి, గ్రామ సొసైటీ అధ్యక్షులు గింజపల్లి నరస య్య, మండల ఆర్బీకే చైర్మన్ చుంచు.బెనర్జీ,మండల యూత్ అధ్యక్షులు పోపూరి రమేష్, గ్రామ పార్టీ ఉ పాధ్యక్షులు గాలిబు,మాజీ జడ్పీటీసీ సభ్యులు కాకాని శ్రీని,రాష్ట్ర బిసి నాయకులు చేని రాంబాబు తదిత రు లు పాల్గొని ఈ కార్యక్రమన్ని విజయవంతం చేశారు .

## కుష్టు వ్యాధి. వైరస్ జ్వరాల పట్ల సరైన అవగాహన అవసరం: ఉషారాణి



కోడూరు–(ప్రజాపాలన)–కోడూరు మండలంలోని మందపాకల ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన జిల్లా అడిషనల్ డి ఎన్ హెచ్ ఓ ఉషారాణి. వివిధ వైరస్ వ్యాధులపై స్థానిక వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. కోడూరు మండలం పరిధిలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కుష్టు వ్యాధి నివారణ అధికారిని డాక్టర్ ఉషా రాణి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృషి వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు పనిచేయాలని ఆమె తెలిపారు. అనంతరం కుష్టు వ్యాధిగ్రస్తుల జ్వరం సర్వేల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆశా వర్కర్లకు ఏఎన్ఎం లకు వైద్య అధికారులకు తగు సలహాలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు మందపాకల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు సి సోమరాజు నవషీన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరుద్ర నక్షత్రం సందర్భంగా విశేష పూజలు



జగ్గయ్యపేట8జులై(ప్రజాపాలన)జగ్గయ్యపేట లో ని పాలేటి తీరంలోని రుద్ర భూమి లో కొలువైఉన్న శ్రీ పా ర్వతీ సహిత రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా విశేష పూజలు నిర్వహిం చారు రుద్ర భూమిలో కొలువై ఉన్న అతి పురాతన మైన ఈ ఆలయంలో గర్భాలయంలోని స్వామివారికి పంచామృత అభిషేకాలు వేదపండితుల మంత్రోచ్ఛా రణల నడుమ భక్తులే స్వయంగా నిర్వహించుకు న్నా రు పాలు తేనె తదితర పండ్ల రసాలతో అభిషేకించి అనంతరం స్వామివారికి అన్నాభిషేకం చేసి అనంత రం వివిధ సువాసన భరిత పుష్ప మాలతో అలంకరిం చి స్వామి వారికి కర్పూర హారతులు ఇచ్చారు ఆల యంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి నాగేంద్ర స్వా మి వారికి జరిగిన విశేష పూజాది కార్యక్రమాల్లో భ క్తు లు పాల్గొన్నారు.

## నందిగామలో ఘనంగా మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 72 వ జయంతి వేడుకలు

నందిగామజులై8ప్రజాపాలన:వైయస్ రాజశేఖర్ రెడ్డి 72 వ జయంతి



వేడుకలుపార్టీ కార్యాలయంలో నా యకులు ,కార్యకర్తలతో కలిసిశాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కేక్ కట్ చేసారు.అనంతరం పార్టీ కార్యాలయం నుండి నాయకులు ,కా ర్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి గాంధీ సెంటర్లోని మ హానేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు ,రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఏర్పా టు చేసిన వాటర్ ఫౌంటెన్ ను ఎమ్మెల్యే ప్రారం భిం చారు అనంతరం పట్టణంలోని 18వ వార్డు కాలనీలో మహానేత జయంతి సందర్భంగా నూతనంగా ఏర్పా టు చేసిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆ విష్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కా ర్యకర్తలు ,అభిమానులు ,స్థానిక ప్రజా ప్రతినిధులు పె ద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిర్లక్ష్యమే నిండు ప్రాణం తీసింది - కుంతీదేవి పేట వాసులు




కాకినాడ,ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జగన్నదపురంలోని కుంతీదేవి పేట అంటే ఎస్సీ సామాజిక వర్గం నివసించే ప్రాంతం, దానికి అనుకుని ఎక్కువగా ముస్లింలు మరియు మస్త్యకారులు నివసిస్తున్నారు.ఆ పేటలో ఒక ఖాళీ స్థలంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన యువకులు సాయంత్రం పూట క్రికెట్ ఆడుకుంటూ ఉంటారు, అది అక్కడికి వచ్చి రోజూ మద్యం గంజాయి తాగి అల్లరి చేసే వారికి గిట్టడం లేదు,అక్కడ మద్యం మరియు గాంజాయీ తాగుతున్నారు అని కుంతీదేవి కాలనీ వాసులు పలు మార్లు కాకినాడ ఒకటవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా మీరు అటు వెళ్ళకండి అని అనేవారని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి 12 దాటిన కూడా ఉంటున్నారు అని మహిళలు ఆందోళన చెందుతున్నారు . యువకులు క్రికెట్ ఆడుతుండగా కొల్లు నాగు అనే వ్యక్తి మహిళలను దూషించాడు అది సహించ లేక అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది, మహిళలు ఆపేందుకు వస్తే వారిపై చేయి చేసుకున్నారు. ఇది చూసి అక్కడ ఉండే భీమ్ ఆర్మీ కార్యకర్తలు అడ్డుకునేందుకు అక్కడికి వెళ్లారు అందులో ముగ్గురు యువకుల పై కత్తితో దాడి చేసి హత్య ప్రయత్నం చేశారు. ఒకరు కలవల అంజి బాబు నిన్న రాత్రి ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చనిపోయారు.అంజి బాబు కి ఒక భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు అతను కూలి పని చేసుకునే బ్రతుకుతున్నారు, అతను మద్యం కూడా ముట్టడు, నిన్న 5 గంటలకు ఘర్షణలో గాయాలు అయ్యాక బాధను చెప్పుకునేందుకు 1 టౌన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లగా అక్కడ అదే నిర్లక్ష్యం వహించారు,మీరు ముందు ఆసుపత్రికి వెళ్ళండి కేసు తర్వాత చూద్దాం అని పంపేశారు.జి జి హెచ్లో పోలీసులు రానిదే చికిత్స చెయ్యమని నిర్లక్ష్యం వహించగా 9 గల కు అంజి బాబు మృతి చెందారు.ఈ విషయాలన్నీ కుంతి దేవి వాసులు వివరించారు.ఈ దుస్థితికి కారణం ఎవరు, అక్కడ అశాంతి నెల కుంటూనే ఉన్న నిర్లక్ష్యం వహించిన పోలీసులది కాదా? అక్కడ గాంజాయీ మద్యం అరికట్టి ఉంటే ఇంత దూరం వచ్చేదా? ఒక కుటుంబం అనాధ అయ్యి ఉండేదా? ఇప్పటికి నిందితులను అరెస్ట్ చేయక పోవడం అధికార పార్టీ నేతల అండదండలు ఉన్నాయని వార్తలు రావడం మరింత ఆందోళనకి గురి చేస్తుంది. ఈ విషయం పై రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రజా సంఘాలు పార్టీలు స్పందించాల్సిన అవసరం ఉంది.కుంతీదేవి పేట నివాసులు కలవల అంజిబాబు కలవల విజయ్ కుమార్ కలవల శ్రీను ఎద్దు సాయి వీరంతా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు. వారిని కొల్లు నాగు కొల్లు శివ కొల్లు రవీంద్ర బాబు మహేష్ మరికొందరు ఆ కారణంగా కులం పేరుతో దూషించి కత్తులతో దాడి చేసి గాయపరిచి కత్తుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి చేరిన వెంటనే అంజి బాబు మరణించినాడు .తీవ్రంగా గాయపడిన మిగిలిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు .ఈ విషయమై జిల్లాలోని దళిత పార్టీలు దళిత సంఘాలు నాయకులు బాధిత కుటుంబాలు తరపున ప్రదర్శన రాస్తారోకో ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన పత్రాన్ని కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో డి ఆర్ డి ఓ కి అందించారు .ప్రధాన డిమాండ్లు 1 కలవల అంజిబాబు మృతి చెందగా ఆయన కుటుంబానికి ఒక కోటి రూపాయలు నగదు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం పక్క ఇల్లు ఇవ్వాలి 2 గాయపడి ఇంకా ప్రమాద స్థితిలో చికిత్స పొందుతున్న కలవల విజయ్ కుమార్ కు మెరుగైన వైద్య సహాయం అందించి 25 లక్షలు నగదు, ఉద్యోగము ,ఇల్లు ఇవ్వాలి 3 సకాలంలో చర్యలు తీసుకొని ఒకటవ పట్టణ పోలీసులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలి 4 ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు పోలీస్ ఇన్ఫర్మేషన్ లేదని వైద్యం చేయడంలో ఆలస్యం చేయడం వల్ల అంజి బాబు మరణించినట్లు అందువల్ల వైద్యుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డి ఆర్ ఓ కీ అందించారు డి ఆర్ ఓ విజయవాడ క్యాంప్ లో ఉన్న కలెక్టర్ తో మాట్లాడి తక్షణమే ఎక్స్గ్రేషియా చెల్లించడానికి బాధితులకు ఉద్యోగం ఇల్లు ఇవ్వడానికి అంగీకారం తెలిపారు క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని పోలీసులు వైద్యులు నిర్లక వైఖరిపై కమిటీ వేసి ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కాకినాడ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అంబేద్కర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ట వరప్రసాద్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ రామేశ్వర రావు బహుజన ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుపల్లి కృష్ణ భీమ్ ఆర్మీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి శివకుమార్ దళిత సత్తా రాష్ట్ర అధ్యక్షులు బచ్చల కామేశ్వరరావు పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిల్ల చంద్రం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మెర్త రాజశేఖర్ బీసీ నేత రాజేశ్వరరావు ట్రేడ్ యూనియన్ నాయకులు సంపతి కోటేశ్వరరావు మైనార్టీ నాయకులు షరీఫ్ తదితరులు నాయకత్వం వహించగా వందలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## మరపురాని మహానేత
## వైయస్సార్ - మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావ్



**ఘంటశాల, ప్రజాపాలన:** మరపురాని మహానేత, జనహృదయ నేత దివంగత ముఖ్యమంత్రి డా. వైయస్. రాజశేఖరరెడ్డి అని మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావ్ గురువారం అన్నారు. మండల కేంద్రమైన ఘంటశాల క్రీస్టియన్ పేట వైస్సార్ యూత్ కొడాలి కిషోర్, కొడాలి సునీల్ ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావ్ మాట్లాడుతూ పేదప్రజల అభ్యున్నతి అహర్నిషలు కృషి చేసి, ఆరోగ్య శ్రీ ప్రవేశపెట్టిన మహానాయకుడు పేదల గుండెల్లో చిరస్థాయిన నిలిచిన మహానాయకుడు డా. వైయస్సార్ అన్నారు. ముందుగా క్రీస్టియన్ పేట యూత్‌తోనూ, జడ్.పి.టి.సి.అభ్యర్ధి తుమ్మల మురళీకృష్ణతో కలసి కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఘంటశాల పి.ఏ.సి.యస్. అధ్యక్షులు వేమూరి రత్నశేఖర్, వై.సి.ఎమూల్పూరి వెంకయ్య, వై.సి.పి. నేతలు చిట్టూరి రమేష్, చేనేత నాయకులు కాగిత వెంకటేశ్వరరావు, భావనాఋషి, తదితర నేతలు పాల్గొన్నారు. అలాగే కొడాలిలలో మురళీకృష్ణ, మల్యాయి చుట్టూరు సర్పంచ్ రేవతి, వాడవాడలో వైయస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

## మారుతి మహాలక్ష్మి పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణ

అమరావతి: బ్రహ్మంగారి పీఠాధిపతి ఎంపిక నిలుపుదల చేయాలంటూ రెండో భార్య మారుతి మహాలక్ష్మి పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. మఠానికి ఏ ప్రాతిపదికన స్పెషల్ కమిషనర్‌ను నియమించారో తెలపాలని దేవాదాయ శాఖను హైకోర్టు ఆదేశించింది. మఠాధిపతి ఎంపికపై దేవాదాయశాఖ అనవసర జోక్యం చేసుకుందని పిటిషనర్ మారుతి మహాలక్ష్మి తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. తదుపరి విచారణ వచ్చే సోమవారానికి కోర్టు వాయిదా వేసింది.

## పాఠశాల నిధులు గోల్ మాల్ చేసిన ప్రధానోపాధ్యాయుని పై చర్యలు తీసుకోవాలి-యుటిఎఫ్లి



గోనెగండ్ల ప్రజాపాలన న్యూస్:-పాఠశాల నిధులు గోల్ మాల్ చేసినజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలురు)ఎమ్మిగనూరు ప్రధానోపాధ్యాయుని పై చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి యన్.నాగమణి జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప డిమాండ్ చేశారు.స్థానిక ప్రాంతీయకార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కె.సురేష్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మిగనూర్ లోని సోగనూర్ రోడ్డు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేయుచున్న శ్రీ యస్ మద్దయ్య గారు 04.07.2019 ఈ పాఠశాలకు ప్రమోషన్ పై వచ్చారు ఈ రెండు సంవత్సరాలలో పాఠశాలకు %బాూ%నుండి విడుదలైన1,50,000( లక్షా యాభై వేల )రూపాయలను ఒక్క పైసా కూడా విద్యార్థుల క్రీడా పరికరాలు గాని ఆట స్థలం అభివృద్ధి గాని ఉపయోగించకుండా స్వాహా చేసి ఖర్చుచేసినట్లునకిలీ బిల్లులు సమర్పించడం జరిగింది. ఈ పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులను నిధుల దుర్వినియోగంపై వివరణ అడిగితే నిధులవిషయం మీకు సంబంధం లేదు నేను ఎలాగైనా ఖర్చు పెట్టుకుంటాను మీకు సమాధానం చెప్పవలసిన అవసరం లేదని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.పదవ తరగతి విద్యార్థులకు టీ.సి ఇవ్వడానికి వేయి రూపాయలు వసూలు చేస్తున్నారు డబ్బులు ఇవ్వని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు ఈ రెండు సంవత్సరాల కాలంలో విద్యార్థుల నుండి స్పెషల్ ఫీజు ఎగ్జామ్ ఫీజుల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా అధికంగా వసూలు చేస్తున్నాడు. నాడు నేడు పనులలో భాగం వాటర్ క్యూరింగ్ కోరకు,మెటీరియల్ కాపలాకు నిబంధనల ప్రకారం ఒక వాచ్ మెన్ ను నియమించాలి కానీ వాచ్ మెన్ ను నియమించకుండానే నియమిచ్చినట్లుగా చూపించి నకిలీ బిల్లులు పెట్టి నెలకు నాలుగు వేల రూపాయలను స్వాహా చేశాడు ఫలితంగా ఈ పాఠశాలకుమంజూరైన62లక్షలతో నాణ్యతలేని పనులు చేయించారు.మధ్యాహ్నం భోజనం పథకంలో కూడ 100మంది విద్యార్థులు భోజనం చేస్తే300మంది భోజనం చేసినట్లు రికార్డుల లో చూపిస్తున్నారు. పాఠశాలలో అడుగడున అవినీతికి పాల్పడుతూ ప్రశ్నించిన ఉపాధ్యాయుని పై అక్రమంగా కేసు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు మద్దయ్య ను విధులనుండి సస్పెండ్ చేసి సమగ్ర విచారణ జరిపించాలని విద్యాశాఖ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులుమల్లారి నాగరాజు,దావీదు, రాఘవేంద్ర, కౌలన్న,దేవపాల్,వై.రామాంజినేయులు, గురుస్వామి,యం.రాజు,నారాయణ, శ్రీనివాసులనాయుడు,శంకరయ్య,తాయప్ప భీమేష్,ఆంజనేయులు,భాగ్యరాజు, జ్ఞానప్రకాష్,రవికుమార్, చిన్నయల్లప్ప,శంకర్ నాయక్,బాబు,రాజు,ప్రసాద్,దేవసహాయం, పాపయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



చల్లపల్లి-(ప్రజాపాలన): మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 72వ జయంతి వేడుకలు చల్లపల్లి మండలం పరిధిలోని మాజేరు లక్ష్మీపురం మంగళాపురం నడకుదురు యార్లగడ్డ పురిటిగడ్డ వాడవాడలో ఘనంగా జరిగాయి.చల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహించగా సర్పంచ్ కృష్ణ కుమారి ఉపసర్పంచ్ నాని రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చల్లపల్లి నిమ్మలతోటలో సీయోను వృద్ధాశ్రమంలో వృద్ధులకు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేక సత్యనారాయణ ప్రసాద్,ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమూరి గోవర్ధన్ రావు,జడ్పిటిసి అభ్యర్థిని



రాజులపాటి కల్యాణి, రాజులపాటి శివప్రసాద్, దాసరి హరిబాబు, నడకుదురు సర్పంచ్ సురేష్ బాబు, మట్టా ప్రకాష్, పఠాన్ కరిముల్లా ఖాన్, ఆశ్రమ నిర్వాహకులు శీలం భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే లక్ష్మీపురం రైతు భరోసా కేంద్రంలో పంచాయతీ కార్యాలయం సచివాలయంలో రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని సర్పంచ్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**శుక్రవారం 09, జులై 2021**


# పచ్చదనంతోనే పరిపూర్ణత

సత్యమేవ జయతే. భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) ఎన్విరమణ నేతృత్వంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం మన రాజ్యాంగ విలువలను సంపూర్ణంగా పరిరక్షించగలదనే భరోసా కలుగుతోంది. అత్యున్నత స్థానాలలోని వారు వివేకశీలురు అయినప్పుడు న్యాయం తప్పక వర్ధిల్లుతుంది. గత నెల 30న జస్టిస్ పిడి దేశాయి స్మారకోపన్యాసాన్ని వెలువరిస్తూ వివిధ అంశాలపై సిజెఐ వ్యక్తం చేసిన అభిప్రాయాలు ఆయన న్యాయవిజ్ఞతకు అద్దం పట్టాయి. 'ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పాలకులను మార్చివేసే హక్కు ప్రజలకు ఉన్నంత మాత్రాన నిరంకుశ పాలన నుంచి మనకు రక్షణ లభిస్తుందని చెప్పలేమని' సిజెఐ అన్న మాట అక్షరాలా సత్యం. 'న్యాయవ్యవస్థకు పూర్తి స్వేచ్ఛ ఉండాలి. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలు దాన్ని ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ, నియంత్రించకూడదు. న్యాయవ్యవస్థను కట్టడి చేస్తే చట్టబద్ధపాలన ఒక భ్రమగా మిగిలిపోతుంది' అని సిజెఐ స్పష్టం చేశారు. ప్రభుత్వాలను విమర్శించడం, నిరసనలు తెలుపడం పౌరుల హక్కు అని ఆయన నొక్కి చెప్పారు. 'వివేచనాయుతమైన చర్చ అనేది మానవ హుందా స్వతస్సిద్ధ లక్షణం. ప్రజాస్వామ్యం సక్రమంగా పని చేసేందుకు అది చాలా ముఖ్యం. విమర్శలు, నిరసనలు ప్రజాస్వామ్య ప్రక్రియలో అంతర్భాగాలు' అని సిజెఐ ఉద్ఘాటించారు. 'న్యాయమూర్తులు నిష్పక్షపాతంగా, నిర్భయంగా తీర్పులు వెలురించాలి. ఎవరి పట్ల వాత్సల్యం లేదా దుర్భావం చూపకూడదు. రాజ్యాంగ ధర్మాన్ని నిలబెట్టడం, చట్టాల అమలు కచ్చితంగా ఉండేలా చూడడవే న్యాయమూర్తుల బాధ్యత' అని అన్నారు. 'సామాజిక న్యాయసాధనకు దోహదం చేయడం న్యాయవాదుల విధ్యుక్త ధర్మం. కులమతాలు, జెండర్, వర్గపరమైన వ్యత్యాసాలు పాటించకూడదు. వృత్తిధర్మ నిర్వహణలో స్వార్థ ప్రయోజనాలకు ప్రాధాన్యమివ్వకూడదు' అని హితవు చెప్పారు. కొవిడ్ సంక్షోభాన్ని నియంత్రించడంలో ప్రభుత్వాలు తప్పటడుగులు వేశాయని చెబుతూ ప్రస్తుత దశలో మహమ్మారి నుంచి ప్రజలను సంరక్షించడంలో చట్ట బద్ధపాలనను ఏ మేరకు ఉపయోగించామో నిష్పక్షపాతంగా సమీక్షించుకోవల్సి వుంది' అని సిజెఐ సంయమనస్వరంతో చెప్పారు. ఇవన్నీ ఒక వివేచనాశీలి మాటలు. ఆయన మార్గదర్శకత్వంలో న్యాయవ్యవస్థ, గతి తప్పిన భారత ప్రజాస్వామ్యాన్ని మళ్ళీ సరైన మార్గంలోకి తీసుకురాగలదనే నమ్మకం కలుగుతోంది.న్యాయవ్యవస్థతో సహా మన ప్రజాస్వామ్య వ్యవస్థలు, సంస్థలను ఒక పద్ధతి ప్రకారం నిర్వీర్యం చేస్తున్న నరేంద్ర మోదీ%--%అమిత్ షా పాలనలో ఒక రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడగలగడం చాలా సాహసోపేతమైన విషయం. సిజెఐ రమణకు ముందు ప్రధాన న్యాయమూర్తులుగా ఉన్నవారు వెలువరించిన తీర్పులతో, పదవీలాలసతో వ్యవహరించిన తీరుతో సుప్రీంకోర్టు ప్రతిష్ఠ ఎంతగా మసకబారిపోయిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇటువంటి దౌర్భాగ్య తరుణంలో భారత ప్రధాన న్యాయమూర్తిగా రమణ రావడంతో దేశ సర్వోన్నత న్యాయస్థానం మళ్ళీ పూర్వప్రతిష్ఠను సమకూర్చుకోగలదనే విశ్వాసం ప్రజల్లో అంకురించింది. సిజెఐ ప్రసంగం విలువ, విశిష్టత ఏమిటి? ప్రస్తుత దేశపాలకుల ఆధ్వర్యంలో భారత ప్రజాస్వామ్య పరిస్థితి అమితంగా కలవరం కలిగిస్తోందని (పరోక్షంగానే అయినప్పటికీ) నిర్మొహమాటంగా రమణ చెప్పారు. పాలకులపై ఈ దోషారోపణ కంటే ముఖ్యమైనది 'చట్టబద్ధ పాలన' లేదా సమన్యాయపాలన' (రూల్ ఆఫ్ లా) పై ఆలోచనలు రేకెత్తించిన ఆయన వ్యాఖ్యలు. 'ఒక స్వేచ్ఛాయుత సమాజంగా మన మనుగడకు చట్టబద్ధపాలనే ఒక అత్యుత్తమ ఆధారం' అని సిజెఐ అన్నారు. 'మనమే కాలంలో నివసిస్తున్నా, మన పాలకులు ఎవరైనా, పాలనా పద్ధతులు ఏవైనా సరే సమన్యాయపాలన తన ప్రాధాన్యాన్ని, ప్రాసంగికతను కోల్పోదు. ఎందుకంటే సమన్యాయ పాలన లేదా చట్టబద్ధపాలన అనేది మానవ నాగరికతా వికాస గాథ'. చట్టం అనేది సాధారణ అర్థంలో సామాజిక నియంత్రణా సాధనం. అయితే ఇది సమగ్ర నిర్వచనం కాదు. చట్టాన్ని రెండంచుల కత్తిలా కూడా ఉపయోగించవచ్చు. న్యాయం చేసేందుకే కాకుండా అణచివేతను సమర్థించేందుకు కూడా దానిని ఉపయోగించవచ్చు. కనుక న్యాయం, సమానత్వం ఆదర్శాల స్ఫూర్తిని నింపుకుని చట్టాన్ని నిజంగా ఒక చట్టంగా పరిగణించలేమని సిజెఐ రమణ అన్నారు. చట్టాన్ని అలా దుర్వినియోగపరచడాన్ని వివరిస్తూ బ్రిటిష్ వారు మన దేశాన్ని 'చట్టబద్ధపాలన'తో కాకుండా 'చట్టంతో పాలన' (రూల్ బై లా) దృక్పథంతో పాలించారని ఆయన అన్నారు. భారత ప్రజలను పూర్తిగా తమ అదుపులో ఉంచుకోవడమే వలసపాలకుల లక్ష్యం గనుక వారు చట్టంతో పాలన చేశారని అన్నారు. 1922లో న్యాయస్థానం తనకు జైలు శిక్ష విధించినప్పుడు మహాత్మా గాంధీ చేసిన సుప్రసిద్ధ వ్యాఖ్యలను సిజెఐ ఉటంకించారు. 'బ్రిటిష్ ఇండియాలో చట్టంతో నెలకొల్పిన ప్రభుత్వం ప్రజలను దోపిడీ చేస్తోందనే సత్యాన్ని వారు గ్రహించలేదు. భారత న్యాయస్థానాలలో భారతీయులకు న్యాయాన్ని నిరాకరిస్తున్నారు. అన్యాయాలకు పాల్పడిన యూరోపియన్లకే మేలు చేస్తున్నారు. ఈ దేశంలో న్యాయపాలన అనేది ఉద్దేశపూర్వకంగానో లేదా అనుద్దేశపూర్వకంగానో దోపిడీదారులకే అనుకూలంగా ఉంది' అని ఆనాడు మహాత్ముడు కోర్టులో చేసిన ప్రకటన ఆసేతు హిమాచలం భారతీయులను విశేషంగా చైతన్యపరిచింది. సిజెఐ రమణ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: 'స్వతంత్ర భారతం 1947 నుంచి చాలా దూరం పయనించింది. భారతీయులు ఇప్పుడు స్వతంత్ర, స్వేచ్ఛాయుత పౌరులు. మన రాజ్యాంగంలో చట్టబద్ధపాలన భావనను పొందుపరిచారు. రాజ్యాంగ ప్రవేశిక, ప్రాథమికహక్కులు, ఆదేశికసూత్రాలు, అధికారాల విభజన మొదలైన వాటిలో ఆ భావన మనకు స్పష్టంగా విశదమవుతుంది. మానవ హుందా, ప్రజాస్వామ్యం, న్యాయం అనే మూడు మహోన్నత విలువల సంగమంలో చట్టబద్ధ పాలనను సుప్రతిష్ఠితం చేయడం ద్వారా మన గణతంత్ర రాజ్య వ్యవస్థాపకులు ప్రపంచానికే మార్గదర్శనం చేశారు'. స్ఫూర్తిదాయకమైన సిజెఐ ప్రసంగం కలవరపెడుతున్న పలు ప్రశ్నలకు కూడా తావిస్తోంది. మన చట్టాలలో ఎన్ని 'కేవలం ఆదేశాలు'గా కాకుండా న్యాయచైతన్యంతో మిళితమై ఉన్నాయి? చట్టాలను అమలుపరిచే యంత్రాంగం నిజంగా చట్టానికి, న్యాయానికి మధ్య అనివార్యమైన సంబంధంగా ఉందా? ఈ సందర్భంగా భారత దేశ న్యాయ నిర్వహణ వ్యవస్థలో సంస్కరణలకు కొన్ని ప్రయోజనకరమైన సూత్రాలను సిజెఐ ప్రతిపాదించారు. ఇవి తెలిసినవే అయినప్పటికీ మరొకసారి నొక్కి చెప్పుకోవాల్సిన అవసరముంది. 'చట్టాలు, న్యాయస్థానాల తీర్పులను సామాన్య ప్రజలకు వారి వారి మాతృభాషల్లో అందుబాటులో ఉంచాలి' అని ఆయన పేర్కొన్నారు. ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ ట్రాన్స్‌లేషన్‌ల కాలంలో అదేమంత కష్టమా? కాదు. 'చట్టం ముందు అందరూ సమానమే 'అన్న న్యాయసూత్రాన్ని కచ్చితంగా పాటించి తీరాలని కూడ సిజెఐ అన్నారు. ముఖ్యంగా జెండర్ సమానత్వానికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యం ప్రశంసనీయమైంది. కుటుంబ వ్యవస్థలో మార్పులు వస్తున్న విధంగా కుటుంబంలో స్త్రీ పురుషుల సంప్రదాయ పాత్రలు కూడా మారుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. స్త్రీ పురుష సమానత్వాన్ని, మహిళా హుందాను చాలా దేశాలు రాజ్యాంగ బద్ధంగానో లేదా చట్టబద్ధంగానో గుర్తించాయని ఆయన అన్నారు. 'పక్షపాతం దురభిమానం అన్యాయానికి దారి తీస్తాయని, ముఖ్యంగా మైనారిటీ వర్గాల విషయంలో అన్యాయానికి దారితీస్తాయని ఆయన నొక్కి చెప్పారు. భవిష్యత్తులో ఆయన భారత న్యాయస్థానాలలో పక్షపాతం, దురభిమానాలకు ఎలా బాధితులు అవుతున్నదీ విశదం చేయగలరని నేను ఆశిస్తున్నాను. ప్రభుత్వం తన పౌరులకు శ్రేయో పాలన నందిస్తోందా? సిజెఐ రమణ ఇలా అన్నారు: 'పౌరులు తమను పాలించే చట్టాల నిర్మాణంలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానే భాగస్వాములు కావడమే ప్రజాస్వామ్య ముఖ్యసూత్రం. భారత్‌లో ఇది ఎన్నికల ద్వారా జరుగుతోంది. సార్వజనీన ఓటు హక్కు ద్వారా ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకుంటున్నారు. చట్టసభలలో వారు చట్టాలను చేస్తున్నారు. ఇంతవరకు జరిగిన 17 సార్వత్రక ఎన్నికలలో ప్రజలు ఎనిమిదిసార్లు పాలక పక్షాలు లేదా కూటములను తిరస్కరించారు. నిరక్షరాస్యత, వెనుకబాటుతనం, అసమానతలు, పేదరికం ముమ్మరంగా ఉన్నప్పటికీ భారత ప్రజలు గొప్ప ప్రజాస్వామిక చైతన్యంతో వ్యవహరిస్తున్నారు. తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారు. మరి పార్లమెంటు, శాసనసభలకు ఎన్నికైన వారు రాజ్యాంగం తమకు నిర్దేశించిన విధులను సక్రమంగా, చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నామా, రాజ్యాంగానికి అనుగుణంగా పాలిస్తున్నామా అన్న విషయమై ఆత్మశోధన చేసుకోవాలి. అలా చేసుకున్నప్పుడు మాత్రమే మన రాజ్యాంగవ్యవస్థలను కాపాడుకోవడం సాధ్యమవుతుంది'. స్వతంత్రమైన, సుదృఢమైన న్యాయవ్యవస్థ చాలా ముఖ్యమని సిజెఐ రమణ వక్కాణించారు. శాసనవ్యవస్థలు తీసుకువచ్చే చట్టాలు రాజ్యాంగానికి అనుగుణంగా ఉండేలా చేసే బాధ్యత న్యాయవ్యవస్థది. అయితే రాజ్యాంగ బద్ధతను కాపాడడటమనే బాధ్యత పూర్తిగా న్యాయస్థానాలది మాత్రమే కాదన్న వాస్తవాన్ని గుర్తించాలి. రాజ్యవ్యవస్థలోని మూడు విభాగాలూ-కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలు-%--% రాజ్యాంగధర్మ నిక్షేపాలు. తమకు నివేదించిన వాస్తవాల ప్రాతిపదికన మాత్రమే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది గనుక న్యాయవ్యవస్థ పాత్ర, న్యాయచర్యల పరిధి పరిమితమైనవి. ఈ పరిమితులను అర్థం చేసుకుని రాజ్యాంగవిలువలను సంపూర్ణంగా పరిరక్షించేందుకు, ప్రజలందరికీ సమస్థాయిలో న్యాయం సమకూరేందుకు శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలూ ప్రాథమిక బాధ్యత వహించాలి' అని సిజెఐ అన్నారు. ఆయన వ్యాఖ్యలు మన ప్రజాస్వామ్యంలో ప్రస్తుతం నెలకొన్న అంధకారంలో వెలుగులను విరజిమ్మాయనడంలో సందేహం లేదు. రాజ్యాంగవిలువలు, ఆదర్శాలను కాపాడడంలో సర్వోన్నత న్యాయస్థానం మరింత ధైర్యాన్ని చూపగలదని ఆశిద్దాం.



## సమసమాజానికి 'చదువే ఆయుధం'

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు గడిచింది. ఈ సందర్భంగా స్వాతంత్ర్య ఉత్సవాలు యావత్ భారత దేశమంతటా ఘనంగా నిర్వహించబడ్డాయి. కాలం మారింది. పరిస్థితులు మారాయి. మన సమాజం శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో పురోభివృద్ధి సాధించింది. సాంకేతిక విప్లవం నేడు మారుమూల పల్లెలకు విస్తరించింది. ఇంతకంటే ప్రగతి ఇంకేం కావాలి. అభివృద్ధి పథంలో భారతదేశం ముందుంది కానీ ఇంకా "చదువు" అందని ప్రజలు, పేదలు చాలామంది మనకు కన్పిస్తున్నారు. ఈ విషయం అమానుషం. సాటి మనిషిని మనిషిగా చూడని భారత దేశం ఎంతో అభివృద్ధి సాధిస్తే ఏం లాభం ? అడవి గాచిన వెన్నెల దండగే కదా ? సమాజంలో తినడానికి తిండి లేకున్నా " ఆత్మ గౌరవం" తో బ్రతికే ప్రతి ఒక్కరికి ఆలోచన రేకెత్తించే ప్రయత్నం కేవలం " చదువు " వల్లనే సాధ్యం. వైభోగాలు అనుభవిస్తున్న, రాజ్యాధికారం కొందరి చేతుల్లో వున్నా, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందరికి సమానంగా దక్కాలంటే అందరూ విద్యావంతులు కావాలి. ఎవరు ఈ సమాజంలో అన్ని హక్కులు అనుభవిస్తున్నారు ? రాజ్యాంగం ఎవరికి చుట్టంగా మారింది ? వంటి పలు ప్రశ్నలు చదువుకున్న వారు మాత్రమే వేయగలరు. మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి. ఆర్. అంబేద్కర్ ల చదువు బాధలు, తర తరాల వివక్షలను నేటి మన కవులు, రచయితలు, విమర్శకులు, వాగ్గేయకారులు, మొదలైన మేధావులు ఎలా ప్రశ్నిస్తున్నారో చదువుకున్న ఆలోచనాపరులకు మాత్రమే అర్థం అవుతుంది. కూలి, ధనిక తేడా లేకుండా అందరికీ విద్య అందాలి. సామాజిక, రాజకీయ, ఆర్థిక అసమానతలు, వివక్షతలు లేని సమ సమాజం సిద్ధించాలంటే " చదువు " తప్ప మరో మార్గం లేదని నా ప్రగాఢ విశ్వాసం.

**అందరూ చదవాలి – అందరూ ఎదగాలి**


**డా. మోదుగుల సుబ్బారావు**
**తెలుగు సంస్కృత భాషోపాధ్యాయుడు**
**ఫోన్ : 94928 41257.**


# ప్రమాదంలో పత్రికా స్వేచ్ఛ

భారత దేశ ప్రధాని మోదీ పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారని ఇటీవలి కాలంలో ఓ సర్వే తెలిపింది. పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న 37 మంది దేశాధినేతల్లో మోదీ ఒకరని 'రిపోర్టర్స్ వితౌట్ బార్డర్స్' అనే అంతర్జాతీయ సంస్థ సర్వే వెల్లడించింది. ఈ లిస్టులో మోదీతో పాటు పాకిస్థాన్ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్, సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్, మయన్మార్ మిలటరీ అధ్యక్షుడు మిన్ అంగ్ లయాంగ్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తదితరులు ఉన్నారు. ఇందులో ఇద్దరు మహిళలు బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, హాంకాంగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కేరీ లామ్ కూడా ఉన్నారు. మోదీ 2014 లో ప్రధాని అయ్యాక మీడియాలో తన ప్రసంగాలను పదే పదే వచ్చేట్లు మేనేజ్ చేసారని ఆ సంస్థ తెలిపింది. పత్రికా స్వేచ్ఛను నరేంద్రమోదీ, ఆయన ప్రభుత్వం అణచివేస్తున్నారని ప్రతిపక్షాలు, జర్నలిస్టులు విమర్శిస్తున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ సహా ప్రపంచవ్యాప్తంగా 37 మంది ప్రభుత్వ, దేశాధినేతలు పత్రికా స్వేచ్ఛను అణచి వేయడంలో ముందున్నారని 'రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్' అనే సంస్థ వెల్లడించింది. ఇటీవల కాలంలో 'గ్యాలరీ ఆఫ్ గ్రిమ్ పోర్ట్రెయిట్' పేరుతో ఆ సంస్థ ఒక జాబితాను విడుదల చేసింది. ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ మరియు జర్నలిస్టుల కోసం 'రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్' సంస్థ పని చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో పత్రికా స్వేచ్ఛ, పాత్రికేయుల పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి తదితర అంశాలను అధ్యయనం చేసి ఏటా ఓ నివేదికను పారిస్ వేదికగా పనిచేసే 'రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్' అనే సంస్థ రూపొందిస్తుంది. అయిదేళ్ల తర్వాత రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ సంస్థ విడుదల చేసిన ఈ జాబితాలో ఈసారి 17 మంది కొత్త పేర్లు కనిపించాయి. రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ సంస్థ ప్రతియేటా ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్‌ను ప్రకటిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా మీడియాకు స్వేచ్ఛ కల్పించే ప్రాతిపదికన రూపొందించిన 180 దేశాల జాబితాలో భారత్ ర్యాంక్ ఏటేటా కిందికి పడిపోతోంది. 2016లో 136వ స్థానంలో ఉన్న భారత్, గత సంవత్సరం 142వ స్థానానికి దిగజారింది. నార్వే, ఫిన్లాండ్, డెన్మార్క్, న్యూజీలాండ్ వంటి దేశాలు ఈ సూచికలో అగ్రభాగంలో ఉండగా, ప్రజాస్వామ్య వ్యవస్థలు లేని కొన్ని ఆఫ్రికన్ దేశాలు అట్టడుగున ఉన్నాయి. రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ ప్రచురించిన నివేదికను బీజేపీ నేతలు, మంత్రులు పక్షపాతంతో తయారు చేసిన జాబితా అని విమర్శిస్తున్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, ఇక్కడ ప్రభుత్వాలను విమర్శించడానికి పత్రికలకు పూర్తి స్వేచ్ఛ ఉందని వారు అంటున్నారు. మోదీ ప్రభుత్వం మీడియాను అదుపులో పెట్టేందుకు ప్రయత్నిస్తోందని, నిబంధనలతో కఠినంగా వ్యవహరించేందుకు ప్రయత్నిస్తోందని జర్నలిస్టులతోపాటు, ప్రతిపక్షాలు కూడా విమర్శలు చేస్తున్నాయి. రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ సంస్థ విడుదల చేసిన రిపోర్టుపై ఇంకా ప్రభుత్వం అధికారికంగా స్పందించ లేదు. భారతదేశంలో పత్రికా స్వేచ్ఛ గత ఏడాదితో పోలిస్తే మరింత దిగజారింది. ఫ్రాన్స్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే 'రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్' నివేదికలో భారత్ గతేడాది కంటే రెండు స్థానాలు దిగువకు పడిపోయింది. 'వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్ 2020' పేరుతో ఈ సంస్థ విడుదల చేసిన నివేదికలో ప్రపంచంలో మొత్తం 180 దేశాల్లో ప్రతికా స్వేచ్ఛ స్థితిగతులపై అధ్యయనం నిర్వహించి ర్యాంకులు కేటాయించారు. ఈ సూచిలో భారత్ 142వ స్థానంలో నిలిచింది. ఈ నివేదిక తయారీ కోసం మొత్తం 180 దేశాలను ప్రాతిపదికగా తీసుకుంటే భారతదేశం 142 స్థానంలో ఉందంటే పత్రికా స్వేచ్ఛపరంగా అధ్వాన్న స్థితిలో ఉన్నట్లు అర్థమవుతోంది. ఫ్రెంచ్ కు చెందిన హద్దులు లేని పాత్రికేయులు (రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్ ఆర్ఎస్ఎఫ్) సంస్థ వెలువరించిన ఈ ర్యాకుల్లో భారత్ స్థానం 142 లో నిలబడటం ఆందోళనకరమయిన అంశంగా చెప్పవచ్చు. 2016 లో భారత్ ర్యాంకు 133గా ఉంటే ఆ తర్వాత 2020 నాటికి 142వ స్థానానికి దిగజారింది. పాత్రికేయులకు ప్రపంచంలోనే భారత్ అత్యంత ప్రమాదకర దేశంగా ఉందని ఈ నివేదిక ప్రస్తావించింది. పాత్రికేయులను స్వేచ్ఛగా ఉద్యోగాలు చేయనీయటంలేదని తేల్చి చెప్పింది. వారిపై దాడులు జరుగుతున్నాయని, మీడియా పై పోలీసుల హింస పెరిగిందని, రాజకీయ కార్యకర్తల దాడులు వేధింపులు అనేక నిత్యకృత్యం అయినట్లు తేల్చిచెప్పింది. అవినీతి అధికారులు, కొన్ని క్రిమినల్ గ్రూపులు కూడా పాత్రికేయులపై దాడులు చేస్తున్నట్లు ఈ నివేదిక వెల్లడించింది. బహిరంగంగా ప్రభుత్వాన్ని విమర్శించడం, ఆర్థిక మరియు అంతర్జాతీయ వ్యవహారాలు, రక్షణ రంగ డీల్స్ రాఫెల్ వంటి వాటిని పత్రికలు స్వేచ్ఛగా చెప్పలేని స్థితి భారతదేశంలో ఉందని దీని ద్వారా వెల్లడించారు. గత ఏడాది భారత్ 140 స్థానంలో నిలవగా, ఈ ఏడాది రెండు ర్యాంకులు కోల్పోయింది. ప్రపంచ దేశాలతో పోల్చుకుంటే మన దేశంలో స్వేచ్ఛ అనేది రోజు రోజుకూ కుంచించుకుపోతోందనే సూచనలు దీనితో కనిపిస్తున్నాయి. పత్రికా స్వేచ్ఛలో ప్రస్తుతం భారత్ ర్యాంక్ ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. అయితే, 2019లో మాత్రం ఒక్క జర్నలిస్ట్ కూడా దేశంలో హత్యకు గురికాకపోవడం సానుకూలంశం. 2018లో ఆరుగురు పాత్రికేయులు హత్యకు గురయ్యాయరు. పాత్రికేయలపై పోలీసుల దౌర్జన్యం, హింస, రాజకీయ కార్యకర్తల ఆకస్మిక దాడు, క్రిమినల్ గ్యాంగ్, అవినీతి అధికారుల ప్రతీకార దాడుల వంటి పత్రికా స్వేచ్ఛ ఉల్లంఘనలు నిరంతరం జరుగుతున్నాయని నివేదిక స్పష్టం చేసింది. భారత్ ర్యాంకుల్లో క్షీణతకు హిందూ జాతీయవాద ప్రభుత్వం మీడియాపై ఒత్తిడి కారణమని పేర్కొంది. హిందుత్వ విషయాల గురించి మాట్లాడటానికి, వ్రాయడానికి ఎవరైనా జర్నలిస్ట్ ధైర్యం చేస్తే వారికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో విద్వేషపూరిత ప్రచారం భయంకరంగా సాగుతోందని తెలిపింది. ముఖ్యంగా ఇలాంటి ప్రచారం మహిళ పాత్రికేయులపై జరుగుతోందని స్పష్టం చేసింది. రిపోర్ట్స్ వితౌట్ బోర్డర్స్ రూపొందించిన 2020 సూచీలో నార్వే వరుసగా నాలుగో ఏడాది కూడా మొదటిస్థానంలో నిలిచింది. తర్వాతి ఫిన్‌లాండ్, డెన్మార్క్, స్వీడన్, నెదర్లాండ్, జమైకా, కోస్టారికా, స్విట్జర్లాండ్, న్యూజిలాండ్, పోర్చుగల్ టాప్ 10లో ఉన్నాయి. దక్షిణాసియాలో పత్రికా స్వేచ్ఛ ఏటా అధ్వాన్నంగా తయారవుతోంది. అయితే, భారత్ కంటే నేపాల్, భూటాన్, శ్రీలంక, మయన్మార్‌లు ముందు వరుసలో ఉన్నాయి. ఇంతకుముందుతో పోలిస్తే పాకిస్థాన్ మూడు స్థానాలు దిగజారి 145వ స్థానం దక్కించుకుంది. బంగ్లాదేశ్ ఒక్క స్థానం దిగజారి 151, చైనా గతేడాది మాదిరిగానే 177వ స్థానంలో నిలిచాయి. చిట్ట చివరన ఉత్తర కొరియా 180వ ర్యాంకులో నిలిచింది. నిజాలు నిర్భయంగా ర్శాసినా, అవినీతి, పర్యావరణ విధ్వంసం, మత మౌఢ్యం వంటి అంశాలు గురించి రాసిన పాత్రికేయులు వేధింపులకు గురవుతున్నారు. రాజకీయ విధేయత ప్రదర్శించకపోయినట్లయితే ప్రభుత్వాలు పాత్రికేయలను ఇబ్బంది పెడుతున్నాయి. ప్రపంచంలో ప్రభుత్వాల పాలన సజావుగా కొనసాగుతుందంటే అందులో పత్రికల పాత్ర కీలకం. ప్రభుత్వానికి ఉండే మూడు అంగాలు (లెజిస్లేచర్, ఎగ్జిక్యూటీవ్, జ్యుడీషియల్)తో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు పత్రికా స్వేచ్ఛ ఎంతో అవసరం. నేడు ప్రభుత్వాలు ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పత్రికా స్వేచ్ఛ, విలువల పట్ల అవగాహన కల్పించాలి. ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ స్థితిగతులను పర్యవేక్షించాలి. స్వేచ్ఛ కలిగిన మీడియాను దాడుల నుంచి రక్షించాలి.


**– వాసిలి సురేష్**
**9494615360**

# చీరాలలో ఆమంచి ఆధ్వర్యంలో...

# అంబరాన్ని అంటిన వైస్సార్ జయంతి వేడుకలు





- వ్యవసాయ రంగాన్ని పండుగగా మార్చింది వైఎస్సారే అన్న మాజీ ఎమ్మెల్యే ఆమంచి
- చీరాలలో ఆమంచి ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన వైస్సార్ జయంతి వేడుకలు
- ప్రజల మనస్సులలో మరణంలేని జనహృదయనేత వైఎస్సార్
- అన్నివర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రివైఎస్ జగన్
- రాజధానిపేరుతో రైతులను మోసం చేసిన చంద్రబాబు,భవిష్యత్‌లో తెదేపా కనుమరుగు కావడం తధ్యం





చీరాల(ఒంగోలు) : విపక్షాలూ మెచ్చుకునే సాటిలేని పరిపాలనతో, ప్రభంజనం సృష్టించిన అజాత శత్రువు,డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని, ఆ మహానేత, తండ్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తితో, తండ్రి ఆశయాలను పునికి పుచ్చుకొన్న ముఖ్యమంత్రివైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అన్నివర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నార ని,చీరాల మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. స్వర్గీయ దివంగత మహానేత డా.వైయస్ రాజశేఖర రెడ్డి 72వ జయంతి సందర్భంగా, చీరాల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జయంతి వేడుకలను అత్యంత ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత వైయస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలలు వేసి, ఆమంచి నివాళులు అర్పించారు. అనంతరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. పార్టీ కార్యాలయం నుండి క్లాక్ టవర్ సెంటర్ వరకు,చీరాలమాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ పాదయాత్ర చేశారు. గడియారంస్తంభంసెంటర్ వద్ద వైఎస్సార్‌విగ్రహనికి, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ,పలువురు వైకాపా నాయకులు పూలమాలలేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి వైకాపానాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమంచిమాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు సంక్షేమపథకాలను చేరువచేసి, అన్నివర్గాల ప్రజలమనస్సులో చిరస్థాయిగా నిలిచినవ్యక్తి మాజీ ముఖ్యమంత్రి. రాజశేఖరరెడ్డి అన్నారు. పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికై,అహర్నిశలు శ్రమించిన గొప్పనేత వైఎస్. అన్నారు. రాజధాని పేరుతో చంద్రబాబు చేస్తున్న దీక్షలు, ప్రజలెవరుకూడా నమ్మేపరిస్థితులలో లేరన్నారు. రాష్టంవ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు ఇళ్ళపట్టాల పంపిణీ చేసేవిషయంలో సైతం,చంద్రబాబు కోర్టుకెళ్లడం పేదలపై టీడీపీకి ఉన్న ప్రేమను తేటతెల్లం చేస్తుందన్నారు. ఇప్పటికై రాష్ట్రప్రజలు గడచినఎన్నికలలో 23 సీట్లకీ పరిమితం చేసినా, ఇంకా చంద్రబాబుకు బుద్దిరాలేదన్నారు. ఇదేవిధంగా చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తే,భవిష్యత్‌లో తెదేపా కనుమరుగు కావడం తథ్యమన్నారు. వ్యవసాయం దండగ.. అనే ఆలోచనలను పటాపంచలు చేసి,వ్యవసాయం పండుగ అనే ఆచరణను అనుసరించిననేత వైస్సార్ అన్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినతర్వాతే, రైతులకు మంచిరోజులువచ్చాయని, అనేకప్రాజెక్టులు పురుడు పోసుకొన్నాయన్నారు. రైతుసంక్షేమానికి మెరుగైనబాటలుపడ్డాయంటే, అది వైస్సార్ పరిపాలనలోనే అన్నారు. పేదలకుఆరోగ్యరక్ష , ఉన్నత చదువులు, రైతు సంక్షేమాన్ని సమపాళ్లలో అందించారన్నారు. ఈ సందర్భంగా పలువురు వైకాపా నాయకులు మాట్లాడుతూ, ఆమంచికి,పార్టీకి తమందరం ఎపుడు అండగా ఉంటామన్నారు. చీరాల నియోజకవర్గంలో అటుచేనేతలకు, ఇటు రైతులకు ఏదైనా అభివృద్ధి జరిగింది అంటే, అది ఆమంచి హయాంలోనే అన్నారు. తమందరం ఎప్పటికి పార్టీకి, ఆమంచికి అండగా ఉండి,పార్టీ బలోపేతనికి కృషి చేస్తామన్నారు.

- ఆమంచి కృష్ణమోహన్ పాదయాత్రకు మంచి ప్రజాస్పందన

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను పురస్కరించుకొని, హైస్కూల్ రోడ్డులోని పార్టీ కార్యాలయం నుండి క్లాక్ టవర్ సెంటర్ వరకు, చీరాలమాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ పాదయాత్ర చేశారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో వెంటరాగా, ఆమంచి మార్గమధ్యం లో, ప్రజలను కలుసుకుంటూ, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆమంచి కృష్ణమోహన్ పాదయాత్రకు మంచి ప్రజాస్పందన లభించింది. పాదయాత్ర చేస్తున్న ఆమంచికి, షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు ప్రజలు పోటీ పడటం, ఆమంచికి ఉన్న ప్రజాదరణకు తార్కాణంగా నిలిచింది. కార్యక్రమంలో ఆమంచితో పాటు ఏఎంసీ చైర్మన్ మార్పు ఏఎంసీ చైర్మన్ మార్పు గ్రిగొరీ,చీరాల మండల వైస్సార్సీపీ కన్వీనర్ మేడిబోయినబలరాంరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పాపిశెట్టి సురేష్ నాయుడు, సల్లూరి సత్యానందం , గుండాల సలోమి, ఉప్పులూరి శోభన రెడ్డి, షేక్ రషేద, దాసరి శ్రీనివాసులు, మరియు ఏఎంసీ డైరెక్టర్లు కొమ్మనబోయిన శివ , షేక్ సత్తార్, చుక్క బుజ్జి, కనపర్తి బజ్జిబాబు, మరియు ప్రముఖ న్యాయవాది కర్నేటి రవి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోదడుగు రమేష్ బాబు, మాజీ కౌన్సిలర్లు శీలం శ్యామ్, కే.శివరామప్రసాద్, కడలి.జగదీష్, కోటి.దాసు, బొనిగల. పేతురుబాబు, గరికపాటి. సుధీర్, గలభా.బాబు, మిర్యాల. శ్రీనివాస రావు గాజుల.శ్రీహరి, పవన్, చెవాలి వాసు, వైయస్ఆర్ అభిమానులు, పార్టీనాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్లెయిమ్ కానీ 82 వేల కోట్లు

ముంబై, జూలై 8, : ఓ మ్యూచువల్ ఫండ్‌కు చెందిన ఫ్లాగ్ షిప్ ఈక్విటీ స్కీమ్ ఒకటి మెచ్యూరిటీ అయ్యి 10 ఏళ్లు దాటింది. కానీ, ఎవరూ క్లెయిమ్ చేసుకోవడానికి ముందుకు రాకపోవడంతో ఆ ఫండ్ హౌసే ఆ ఇన్వెస్టర్‌కు కంగ్రాట్స్ చెబుతూ ఓ లెటర్ పంపించింది. దీంతో ఆ ఇన్వెస్టర్ 10 ఏళ్ల కిందటే చనిపోయాడని, ఇలాంటి ఇన్వెస్ట్‌మెంట్ ఒకటి చేశాడనే విషయం కూడా అతని ఫ్యామిలీకి తెలియదనే విషయం ఆ మ్యూచువల్? ఫండ్‌కు అర్థమయ్యింది. ఇలా క్లెయిమ్ చేసుకోకుండా బ్యాంక్ అకౌంట్లలో, ఇన్సూరెన్స్ పాలసీలలో, పీఎఫ్ అకౌంట్లలో, మ్యూచువల్ ఫండ్ పోర్టుఫోలియోలలో సుమారు రూ. 82 వేల కోట్లు పడి ఉన్నాయి. మరికొన్ని సందర్భాలలో కొంత అమౌంట్ ఇన్వెస్ట్ చేశాక, ఆ ఇన్వెస్టర్ చనిపోవడం లేక మరిచిపోవడమో జరుగుతోంది. దీంతో ఆ డబ్బులు మెచ్యూరిటీ కావడం లేదు. అప్పటి వరకు ఇన్వెస్ట్ చేసిన డబ్బులను కూడా ఎవరూ క్లెయిమ్ చేసుకోక పోవడంతో ఈ అమౌంట్ ప్రభుత్వానికి వెళ్లిపోతోంది. రూ. 82 వేల కోట్లపై ఏడాదికి 6 శాతం వడ్డీ వేసుకున్నా, సంవత్సరానికి రూ. 4,900 కోట్ల వడ్డీని ఈ ఇన్వెస్టర్లు నష్టపోతున్నారు. అంటే రోజుకి రూ. 14 కోట్లను కోల్పోతున్నారు. అకౌంట్లు ఇనాక్టివ్ అయిన 25 ఏళ్లలోపు ఇన్వెస్ట్‌మెంట్ అమౌంట్‌ను క్లెయిమ్ చేసుకోకపోతే ఆ డబ్బులు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ ఫండ్, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ ఫండ్ వంటి వాటికి వెళ్లిపోతున్నాయి. ఇప్పటి వరకు బ్యాంక్ అకౌంట్లలో రూ. 18,381 కోట్లు క్లెయిమ్ కాకుండా ఉండిపోయాయి. ఇందులో కూడా అకౌంట్లు తాత్కాలికంగా నిలిచిపోవడంతో రూ. 12 వేల కోట్లు క్లెయిమ్ కాకుండా ఉండిపోయాయి. రెండేళ్లలో ఎటువంటి ట్రాన్సాక్షన్లు జరగకపోతే, ఆ అకౌంట్లను బ్యాంకులు నిలిపేస్తాయి. ఇటువంటి అకౌంట్లను తిరిగి సాధారణ స్థాయికి తీసుకురావడం ఈజీ అని ఎనలిస్టులు చెబుతున్నారు. రూ. 25 వేల కంటే తక్కువ సేవింగ్స్ ఉన్న అకౌంట్లను బ్యాంక్ బ్రాంచులకు వెళ్లి లీగల్ వారసులు లేదా అకౌంట్ హోల్డర్ విడిపించుకోవచ్చు. అకౌంట్ హోల్డర్ చనిపోతే అతని డెత్ సర్టిఫికేట్‌ను సబ్మిట్ చేసి, లీగల్ వారసుడు తన ఐడెంటీని నిరూపించుకుంటే ఆ సేవింగ్ డబ్బులను ఇచ్చేస్తారు. అదే రూ. 25 వేల కంటే ఎక్కువ అమౌంట్ నిలిచిపోయిన అకౌంట్లలో ఉంటే మాత్రం కోర్టుకి వెళ్లి సక్సెసన్ సర్టిఫికేట్ (వారసుడు) ను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. మరోవైపు బ్యాంకుల్లో రూ. 4,820 కోట్ల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డీ) మెచ్యూరిటీ అయినా ఎవరూ క్లెయిమ్ చేసుకోవడం లేదు. ఎఫ్‌డీలు మెచ్యూరిటీ అయ్యి 10 ఏళ్లు దాటినా కూడా ఎవరూ క్లెయిమ్ చేసుకోకపోతే ఆ డబ్బులు డిపాజిటరీ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్ (డీఈఏఎఫ్) కు షిఫ్ట్ అయిపోతాయి. కిందటేడాది మార్చి నాటికి డీఈఏఎఫ్ వద్ద ఇలాంటి ఫండ్స్ రూ. 33,114 కోట్లుగా ఉన్నాయి. డిజిటల్ టెక్నాలజీ విస్తరించక ముందు ఇలాంటి సమస్యలు ఎక్కువగా ఉండేవి. ప్రస్తుతం అకౌంట్ హోల్డర్ కచ్చితంగా నామినీని పెట్టాలని బ్యాంకులు డిమాండ్ చేస్తున్నాయి. లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల వద్ద కూడా పెద్ద మొత్తంలో డబ్బులు క్లెయిమ్ కాకుండా ఉండిపోతున్నాయి. సాధారణంగా పాలసీలను తీసుకునేటప్పుడు పాలసీహోల్డర్ కుటుంబాలకు తెలుస్తుంటుంది. కానీ, కంపెనీల దగ్గర రూ. 15,167 కోట్ల విలువైన పాలసీలు ఇంకా క్లెయిమ్ కాలేదంటేనే చాలా మంది పాలసీ హోల్డర్లు ఇన్సూరెన్స్ తీసుకున్నారనే విషయం ఎవరికీ తెలియలేదని అర్థమవుతోంది. ఒక్క ఎల్ఐసీ దగ్గరనే రూ. 7 వేల కోట్ల విలువైన లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు క్లెయిమ్ కాకుండా పడి ఉన్నాయి. సుమారు రూ. 1,100 కోట్ల విలువైన డివిడెండ్లను ఇన్వెస్టర్లు క్లెయిమ్ చేసుకోలేదని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ పేర్కొంది. యాక్టివ్‌గా లేని పోర్ట్‌ఫోలియోలలో అన్?క్లెయిమ్డ్? ఇన్వెస్ట్?మెంట్ల విలువ రూ. 17,880 కోట్లుగా ఉన్నాయి. కాగా, ఎఫ్‌డీలు, ఇన్సూరెన్స్ పాలసీలలా కాకుండా ఓపెన్ ఎండెండ్ మ్యూచువల్ ఫండ్స్‌లలో మెచ్యూరిటీ డేట్ అంటూ ఏమీ ఉండదు. ఏడేళ్ల వరకు క్లెయిమ్ చేసుకోని డివిడెండ్లను ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీకి పంపుతారు. ప్రస్తుతం ఈ సంస్థ వద్ద రూ. 4,100 కోట్ల డివిడెండ్లు క్లెయిమ్ కాకుండా ఉన్నాయని అంచనా. ఇలా క్లెయిమ్ కాకుండా ఉండిపోయే అకౌంట్లను తగ్గించేందుకు రెగ్యులేటరీ సంస్థలు పనిచేస్తున్నాయి. అన్‌క్లెయిమ్డ్ అకౌంట్లను బ్యాంకులు తమ వెబ్‌సైట్లలో ఉంచాలని ఆర్‌బీఐ ఆదేశించింది. ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా ఇలా క్లెయిమ్ కాని అకౌంట్ల డిటైల్స్‌ను తమ వెబ్‌సైట్‌లో ఉంచాలని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ ఐఆర్‌డీఏఐ ఆదేశాలిచ్చింది. సెబీ అయితే ఏదైనా పోర్టుఫోలియో ఇనాక్టివ్‌గా ఉంటే ఆ డబ్బులను తీసుకొచ్చే అదే ఫండ్‌లో తిరిగి పెట్టాలని గైడ్‌లైన్స్ విడుదల చేసింది. ఇనాక్టివ్ పీఎఫ్ అకౌంట్లకు సాయం చేసేందుకు ఈపీఎఫ్ఓలో ఒక హెల్ప్ డెస్క్ పనిచేస్తోంది. ఇన్వెస్టర్లు లేదా వారసులు ఆయా సంస్థల వెబ్‌సైట్లలోకి వెళ్లి క్లెయిమ్ కాని ఇన్వెస్ట్‌మెంట్ల గురించి తెలుసుకోవచ్చు. ఈపీఎఫ్ఓ అకౌంట్లలో రూ. 26,497 కోట్ల ఇన్వెస్ట్‌మెంట్లు క్లెయిమ్ కాకుండా పడి ఉన్నాయి. ఒక పీఎఫ్ అకౌంట్‌లోని అమౌంట్‌ను వేరే పీఎఫ్ అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేసుకునే అవకాశం ఇంతకుముందు ఉండేది కాదు. దీంతో ఒక్కొక జాబ్ హోల్డర్‌కు సగటున ఒకటి కంటే ఎక్కువ పీఎఫ్ అకౌంట్లు ఉండేవి.





## చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించే స్థాయికి...

# బహుజనులు ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమం లో PARS ఇంచార్జ్ రాము యాదవ్ అధ్యక్షత వహించిన ఈ సభకు డాక్టర్ శివ భాగ్యారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ పూలే అంబేద్కర్ భావజాలన్నీ అర్థం చేసుకోవాలన్నారు.. అన్ని రంగాల్లో మన వాటాలను సాధించాలని పిలుపునిచ్చారు.. PARS బలపడాలంటే ఏడు కులాలకు చెందిన ప్రతినిధులను కమిటీ లో నియ్మించాలని అన్నారు. ఈ సభలో విశిష్ట అతిథి గా పాల్గొన్న PARS కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మీ మాట్లాడుతూ సమత కులాన్ని సాధించడం ఈ సంస్థ ప్రధాన ఆశయం అన్నారు. PARS నిశ్శబ్ద విప్లం సాధిస్తుందన్నారు. మానవత్వన్ని మంట గలిపిన మనువాదన్ని తగల బెట్టాలనన్నారు..పూలే అంబేద్కర్ రాజ్యాధికార మేనిఫెస్టో సిద్ధాంతం కర్త డాక్టర్ పి. అప్పారావు బహుజనులు ఆంతా ఐక్యంగా ఉండాలన్నారు. సభా కార్యమానికి ముందుగా గౌతమ్ బుద్ధుడు, పూలే, అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమం లో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర వర్కింగ్ కమిటీ మహిళా అధ్యక్షురాలు కచేర్ల మేరీ హిల్డెన్, ఆంధ్ర విశ్వ విద్యాలయం జువాలాజీ విభాగం హెడ్ ప్రొఫెసర్ చాపర మంజులత,, స్నేహ క్లబ్ ఆర్గానైజింగ్ సెక్రటరీ అల్లాడి పున్నారావు,డోమెస్టిక్ వర్కర్స్ యూనియన్ సి. ఇ వో కె. బాల భాను,ఈశ్వర్, త్రినాద్, భాస్కర్, రౌతు గోపి, ఎస్ భాస్కర్ రావు, తదితరులు ప్రసంగించారు.

## రైతు దినోత్సవం కాదు... రైతు దగా దినోత్సవం జరపాలి - టీడీపీ నాయకులు

**–రైతులను దగా చేసి రైతు దినోత్సవమా..? రైతు దినోత్సవం నిర్వహించే అర్హత జగన్ రెడ్డికి లేదు**



చీరాల(ఒంగోలు) : రైతు దినోత్సవం కాదు... రైతు దగా దినోత్సవం జరపాలని, రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలనలో, రైతులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని, టీడీపీ నాయకులు అన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యడం బాలాజీ సారథ్యంలో, " రైతు దగా " కార్యక్రమం పై, చీరాల మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ కొరబండి సురేష్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ,వ్యవసాయ రంగంలో సగటున 11శాతం వృద్ధి సాధించగా.. నేడు కరోనా సమయంలో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పుల పాలవుతున్నారన్నారు. వరుస ప్రకృతి విపత్తులతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో విఫలమయ్యారన్నారు. సంక్షోభంలో వ్యవసాయ రంగం ఉండగా.. రైతు దినోత్సవం నిర్వహించే అర్హత జగన్ రెడ్డికి లేదన్నారు. రైతులను దగా చేసి రైతు దినోత్సవం నిర్వహించే అర్హత జగన్ రెడ్డికి లేదన్నారు. రైతు దినోత్సవం కాదు.. రైతు దగా దినోత్సవం జరపాలని, జగన్ రెడ్డి రైతు వ్యతిరేక విధానాలతో, కోనసీమలో రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితి వచ్చారన్నారు. రైతులకు వేల కోట్ల రూపాయలని, సాయం అందించామనే జగన్ రెడ్డి ప్రకటనలు అబద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో కౌతవరపు జనార్ధన్, గంజి పురుషోత్తం, బూదాటి వెంకటరావు, కర్ణ రమేష్, కలుమూరి ఆదినారాయణ, ఎల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నన్ను డైరెక్ట్‌గా ఎదుర్కోండి: అఖిలప్రియ

కర్నూలు, జులై 08, ప్రజాపాలన ప్రతినిధి :ఆస్తుల కోసం పోరాటం కాదని, హక్కు కోసం పోరాడుతున్నామని టీడీపీ నేత భూమా అఖిలప్రియ అన్నారు. ఆట ఇప్పుడే మొదలైందన్నారు. గర్భవతిని కాబట్టే బయటికి రాలేదని, డాక్టర్ సలహా మేరకే ఇప్పుడు బయటికి వచ్చి మాట్లాడుతున్నామని చెప్పారు. భూమా నాగిరెడ్డి ఆస్తులు, అభిమానులు, కార్యకర్తలతో పాటు.. శత్రువులను కూడా వారసత్వంగా తీసుకోవాల్సి వస్తుందన్నారు. దమ్ము, ధైర్యం, సిగ్గు, శరం ఉంటే తనను డైరెక్ట్‌గా ఎదుర్కోండని సవాల్ విసిరారు. తప్పుడు కేసులతో పోలీసులను అడ్డుపెట్టుకొని వేధించొద్దన్నారు.

# స్వర్గీయ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు: కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి:డాక్టర్ .వైఎస్ .రాజశేఖర్ రెడ్డి గారి 72వ జయంతి ని పురష్కరించుకుని స్థానిక 44 వ డివిజన్ విద్యాధరపురం చెరువు సెంటర్ వైఎస్సార్సీపీ కార్యాలయం వద్ద స్థానిక కార్పొరేటర్ శ్రీమతి.మైలవరపు రత్నకుమారి దుర్గారావు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు శ్రీ.వెలంపల్లి శ్రీనివాసరావు గారు,నగర మేయర్ శ్రీమతి.రాయన భాగ్యలక్ష్మి గారు ,దుర్గ గుడి చైర్మన్ పైలా సోమినాయుడు గారు , మరియు ఛాంబర్ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు గారు విచ్చేసారు. ఈ సందర్భంగా తొలుత మొక్కలు నాటి దివంగత మహానేత విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా పేదలకు పండ్లు పంచి, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా డివిజన్ కార్పొరేటర్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేందుకు కార్యాలయాన్ని మహానేత పుట్టినరోజు నాడు ప్రారంభించడం ఆనందంగా ఉందని మహానేత ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని,జగనన్న అందిస్తున్న పథకాలు పేదలకు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని అన్నారు. నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అంటే రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి మాత్రమే గుర్తుకు వస్తారని నేటికీ పేదల ఇళ్లల్లో వైఎస్ .రాజశేఖర్ రెడ్డి దేవుడిలా కొలవబడుతున్నారని అన్నారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ రత్నకుమారి మాట్లాడుతూ రాజన్న రాజ్యం జగనన్న ప్రభుత్వం ద్వారా మళ్ళీ వచ్చి



పేదలకు నవరత్నాల ద్వారా పథకాలు అందుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ నగర రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు.





## మాతా శిశు వైద్యశాలలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు పాల్గొన్న మంత్రి బాలినేని

ఒంగొలు జులై 08, ప్రజాపాలన ప్రతినిధి :ప్రకాశం జిల్లా ఒంగోలు మాత వైద్యశాలలో మహానేత స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు నగర ఇరవె ఆరు వ డివిజన్ వైసిపి అధ్యక్షులు జాజుల కృష్ణ ఆధ్వర్యము లో ఘనంగా జరిగాయి. కార్యక్రమమునకు ముఖ్య అతిధిగ రాష్ట్ర విద్యుత్ సాంకేతిక మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మరియు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా వైయస్సార్సీపి ఇరవై ఆరు వ డివిజన్ అధ్యక్షులు జాజుల కృష్ణ, మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి చేత, కేక్ కటింగ్ చేసి వారికి తినిపించారు. వైద్యశాలలోని బాలింతలకు, చిన్నపిల్లల తల్లులకు పండ్లు, రొట్టెలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమం లో వైసిపి నగర అధ్యక్షులు సింగరాజు వెంకట్రావు, మేయర్ శ్రీమతి గంగాడ సుజాత, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ డైరెక్టర్ శ్రీమతి జిల్లెళ్ళమూడి రమాదేవి, ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ అధ్యక్షులు కుప్పం ప్రసాద్, మాతా శిశు వైద్యశాల డైరెక్టర్ శ్రీమతి సాదం విజయలక్ష్మి సాయి, రామిరెడ్డి, చిట్టి పోయిన రమణ తదితరులు పాల్గొన్నారు.

## తొలి డిజిటల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన అమెజాన్




గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి: గుజరాత్ లోని సూరత్ లో భారతదేశంలోనే తొలి డిజిటల్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా వ్యాపారాలకు (ఎంఎస్ఎంఈలు) ఈ-కామర్స్ ప్రయోజనాల గురించి తెలుసుకుని, షిప్పింగ్, లాజిస్టిక్ సపోర్ట్, కేటలాగ్ అసిస్టెన్స్, డిజిటల్ మార్కెటింగ్ సేవలు, జీఎస్టీ, పన్ను విధానం విషయంలో థర్డ్ పార్టీ సేవలను ఉపయోగించుకోడానికి.. తద్వారా డిజిటల్ వ్యాపారవేత్తలుగా తమ ప్రయాణాన్ని ప్రారంభించడానికి అమెజాన్ డిజిటల్ కేంద్రాలు ఉపయోగపడతాయి. గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపాణి దేశంలోనే మొట్టమొదటి అమెజాన్ డిజిటల్ కేంద్రాన్ని అమెజాన్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కంట్రీ హెడ్ అమిత్ అగర్వాల్, వైస్ ప్రెసిడెంట్ మనీష్ తివారీలతో కలిసి వర్చువల్ గా ప్రారంభించారు.

## పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ డిపో లో వైయస్సార్ జన్మదిన వేడుకలు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ డిపో ఆవరణలో వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఘనంగా డాక్టర్ వైఎస్ఆర్ 72వ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు ఉద్యోగులు కార్మికులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు ఉద్యోగులు 53 వేల మంది ఉన్నారని తామంతా మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటామని అన్నారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆర్టీసీ కష్టాల్లో నష్టాల్లో ఉన్నప్పుడు అనేక విధాలుగా ఆదుకుని నిలబెట్టారు అని అన్నారు .ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాను చేసిన పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ప్రభుత్వ ఉద్యోగులుగా తమ అందర్నీ గుర్తించి తమ హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. అందువల్లనే జగన్మోహన్ రెడ్డి తండ్రికి మించిన తనయుడుగా ఆర్టీసీ ఉద్యోగుల కార్మికుల కుటుంబాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారని సంతోషం వ్యక్తం చేశారు సమావేశానికి ముందు డిపో అధ్యక్ష కార్యదర్శులు వై ఎం ఎస్ ,కోటేశ్వర రావు లు ప్రారంభోపన్యాసం చేశారు ఇంకా ఈ సమావేశంలో సంఘ నాయకులు పేతేరు ,హబీబ్ తదితరులు డాక్టర్ వైయస్సార్ జన్మదినం సందర్భంగా జోహార్లు అర్పిస్తూ మాట్లాడారు. అలాగే విద్యాధరపురం డిపో సంఘం ఆధ్వర్యంలో దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళి అర్పించి ఆయన జన్మదినం సందర్భంగా కేకు కట్ చేశారు.

## ఆసరా' సేవల్ని అభినందించిన డీజీపీ సవాంగ్




విజయవాడ,ప్రజాపాలన,ప్రతినిధి,ఆంధ్రప్రదేశ్ లో వినియోగదారుల హక్కుల పరిరక్షణపై 'ఆసరా సంస్థ అందిస్తున్న సేవలను డీజీపీ గౌతం సవాంగ్ కొనియాడారు. అడ్వకేట్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్ నెస్ (ఆసరా) సంస్థ కార్యాచరణ బుక్ లెట్ ని గురువారం డీజీపీ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆసరా సేవలను జాతీయ స్థాయిలో ఇప్పటికే విస్తరించామని, త్వరలో లీగల్ అవేర్ నెస్ మొబైల్ వ్యానులను కూడా ప్రారంభిస్తున్నట్లు ఆసరా కృష్ణా జిల్లా అధ్యక్షుడు, అమరావతి బోటింగ్ క్లబ్ సి.ఇ.ఓ. తరుణ్ కాకాని డీజీపీకి తెలిపారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం న్యాయపరంగా తాము చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. వినియోగదారులకు తమ హక్కులపై అవగాహన కల్పించడంతోపాటు,వారి నుంచి వచ్చే ఫిర్యాదులను సంబంధిత ఫోరమ్ లో దాఖలు చేయడం కూడా ఆసరా పని అని తరుణ్ కాకాని పేర్కొన్నారు. వివిధ జిల్లాలలో సహాయం కోరే వినియోగదారులను గుర్తించి వారిక ఆసరా కల్పిస్తామన్నారు. తమ సంస్థ చేపట్టే అవగాహన కార్యక్రమాలకు డీజీపీ తమ వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారని, త్వరలో డీజీపీ చేతుల మీదుగా లీగల్ అవేర్ నెస్ మొబైల్ వ్యాన్లను ప్రారంభించనున్నామని తరుణ్ కాకాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజిస్ట్రేట్ మాధవరావు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు మధు కోనేరు, కృష్ణా ఇసి ప్రకాశ్, ఆసరా మహిళా అధ్యక్షురాలు శిరీషా చేకూరి, కరంకౌర్ పాల్గొన్నారు.

## పెట్రోల్ వినియోగదారుల సంతకాల సేకరణ కాంగ్రెస్ పార్టీ




పెడన జులై 08, ప్రజాపాలన ప్రతినిధి : పెరిగిపోతున్న పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నూనె ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ పెడన అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పెడన పెట్రోల్ బంకుల వద్ద ప్రజల నుండి, వినియోగదారుల నుండి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఏఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ గారి పిలుపు మేరకు, పీసీసీ అధ్యక్షులు శైలజానాథ్ గారి పిలుపు మేరకు డిసిసి అధ్యక్షులు శ్రీమతి లాంతాంతియాకుమారి గారి సూచన మేరకు జులై 7 నుండి 17వ తారీఖు వరకు ఈ నిరసన కార్యక్రమాలు జరుగుతాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మూలిగే నక్కపై పిడుగు పడినట్లు గా ప్రజలు కరోనా తో భయపడుతూ, బాధలు పడుతూ,జీవితాన్ని వెళదీస్తూ ఉంటే, ఉద్యోగాలు లేక పనులు లేక ఆదాయం లేక ప్రజలు కష్టతరమైన జీవితాన్ని గడుపుతుంటే, అవి మాకు పట్టవు అన్నట్లు పెట్రోల్, డీజిల్ వంటగ్యాస్, నూనె, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెంచేసి అవి చాలవన్నట్లు, టాక్స్ శాతం పెంచి క్రొత్త రకమైన చెత్త పై టాక్స్, డ్రైనేజీ టాక్స్ ప్రవేశపెట్టి ప్రజల ఆదాయాలను జలగల వలె పీకూంటూ దోచుకుంటున్న రాక్షస పాలన ను నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయి అని కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెడన అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి ఊటుకూరి శాంతిరాజు, మచిలీపట్నం జిల్లా ఉపాధ్యక్షులు దాదాసాహెబ్, జిల్లా మహిళా అధ్యక్షులు నల్లబోలు కుమారి, గూడూరు మండల అధ్యక్షులు మహమ్మద్ పిరోజ బేగ్, కరింబేగ్ , ప్రభు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

ఏలూరు,జులై 08, ప్రజాపాలన ప్రతినిధి : పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలంలోని మొందూరు గ్రామంలో వై.ఎస్.ఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి దెందులూరు నియోజకవర్గ శాసనసభ్యుడు కొట్టారు అబ్బాయి చౌదరి గారి ఆధ్వర్యంలో వైయస్సార్ సిపి పార్టీ నాయకులు అభిమానులు అక్కాచెల్లెళ్లుమ్మలు. ముందూరు గ్రామంలో కలిసి వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఆయన చేసిన గొప్ప పనులు ఎన్ని సంవత్సరాలు చెప్పుకున్నా తనివితీరదు అని కొనియాడారు. రైతు దినోత్సవం సందర్భముగా దెందులూరు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో రైతు సదస్సులు జరిపి వైఎస్ విగ్రహాలకు పూలమాలతో పాలాభిషేకం చేశారు.

## దళిత బహుజన యువత వ్యాపార పారిశ్రామిక రంగాలలో అడుగుపెట్టాలి

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి:ఈ నెల 10 వ తారీకు గాంధీనగర్ ప్రెస్ క్లబ్ నందు ఉదయం 10 గంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళిత బహుజనుల కొరకు ప్రవేశపెట్టిన పథకాల పై దళిత బహుజన యువతకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, దీనిలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు PMEGP, MSME గురించి పూర్తి అవగాహన కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ దళిత ఎంట్రప్రెన్యూర్ మరియు ఎంపవర్ మెంట్ అసోసేషన్ (APDEEA) ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిస్తామని,ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ యం.రాజశేఖర్ ,నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ MSME ఫ్యాకల్టీ జె.కోటేశ్వరరావు పథకాలపై అవగాహన కల్పిస్తారు కావున ఈ అవకాశాన్ని దళిత బహుజను ఉపయోగించుకోవాలని కార్యక్రమం కోఆర్డినేటర్ పినమాల నాగ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు

## మహానేత జయంతి సందర్భంగా వృద్ధులకు అనాథలకు అన్నదానం



చల్లపల్లి-(ప్రజాపాలన): దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 72వ జయంతి సందర్భంగా అల్లంశెట్టి చలం మరియు కోట అంజి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో చల్లపల్లి లోని ఆదరణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు,అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ముందుగా వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి వృద్ధులకు పంచారు. ఈ సందర్భంగా అల్లంశెట్టి చలం మాట్లాడుతూ వృద్ధులకు పెన్షన్లు పెంచి ఎవరిమీద ఆధారపడకుండా స్వతంత్రంగా బ్రతికేలా చేసిన ఘనత దివంగత నేత వైయస్ఆర్ వలన మాత్రమే జరిగిందని అన్నారు వైయస్ఆర్ పుట్టినరోజును రైతు దినోత్సవంగా జరుపుకోవడం సంతోషకరం అని పేర్కొన్నారు. కోట అంజి మాట్లాడుతూ డా.వైఎస్ రాజశేఖర రెడ్డి పేద ప్రజల పక్షపాతి అని కేవలం ఒక్క రూపాయి ఫీజు తీసుకుని పేదలకు వైద్యం చేసిన ఘనత ఆయనదేనని రాజశేఖర్ రెడ్డి పేదప్రజల గుండెల్లో నిరంతరం గుర్తుండిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట సతీష్,యర్రా గంగాధర్, మట్టా చందు,షేక్ హుస్సేన్, యడ్ల ప్రసాద్, బ్రహ్మం, రవి, సాయి, వరిగంజి అర్జునరావు, జంపాన కోటేశ్వరరావు, శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు..

## కోడూరులో లాక్ డాన్ సమయం యధాతథం: ఎస్ఐ నాగరాజు



కోడూరు-(ప్రజాపాలన)- కోడూరు మండలంలో లాక్ డౌన్ వేళలు ఎటువంటి మార్పులు లేవని కోడూరు ఎస్ఐ నాగరాజు మండల ప్రజలకు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం లాక్ డౌన్ వేళలను మార్పు చేస్తూ ఇటీవల ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈ వేళల్లో మార్పులకు సంబంధించి ప్రభుత్వ జీఓ రావాల్సి ఉండటంతో ఇప్పటివరకూ అమలులో ఉన్న విధంగానే సాయంత్రం ఆరు గంటల నుంచీ కర్ఫ్యూ అమలు చేస్తున్నామని కోడూరు మండలం టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించిన తర్వాత కరోనా కేసుల ఉధృతిని పరిశీలించి లాక్ డౌన్ విషయంపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వ్యాపారులు ఐదు గంటలకే వారి దుకాణాలు మూసివేయాలన్ననారు.

# కరోనా మూడో వేవ్ గురించిన భయాలు మొదలయ్యాయి!

**దాని లక్ష్యం పిల్లలే అనే వార్తలు పెద్దలను భయాందోళనలకు గురి చేస్తున్నాయి! దీన్లో నిజం ఎంత? పిల్లలను కాపాడుకోవాలంటే ఎలా నడుచుకోవాలి?**



పిల్లలకు కొవిడ్ సోకినా ఆ ఇన్ఫెక్షన్ ప్రాణాంతకంగా పరిణమించే అవకాశాలు తక్కువ. ఇది కొవిడ్ విషయంలో పిల్లలకు ఉన్న అడ్వాంటేజ్. అయితే మాస్క్ ధరించడం, భౌతిక దూరం పాటించడం, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం లాంటి కొవిడ్ నియమాలు పాటించడంలో పెద్దలతో పోలిస్తే, పిల్లల్లోనే అలసత్వం ఎక్కువ. ఇది కొవిడ్ విషయంలో పిల్లలకు ఉండే దుష్ప్రయోజనం. కాబట్టి ఇంటికే పరిమితమైన సమయంలో పిల్లలు ఎంత సురక్షితంగా ఉన్నారో, ఆరుబయట ఇరుగుపొరుగు పిల్లలతో కలిసి ఆడుకునేటప్పుడు, పెద్దలతో మసలేటప్పుడూ అంతే జాగ్రత్తగా వ్యవహరించేలా పిల్లలకు శిక్షణ ఇవ్వడం అవసరం.

**మాస్క్ సౌకర్యవంతంగా...**

పిల్లలకు కొవిడ్ నియమాల పట్ల అవగాహన ఉన్నా, వాటిని తూచతప్పక పాటించే విషయంలోనే తప్పులు చేస్తూ ఉంటారు. ఇంటి బయట అడుగు పెట్టబోయే ప్రతిసారీ మాస్క్ ధరించడం పిల్లలకు అలవాటు చేయాలి. ముఖ్యంగా మాస్క్ పిల్లలకు సౌకర్యంగా ఉండేలా పెద్దలు చూసుకోవాలి. మాస్క్ ముక్కును, నోటినీ సమంగా కప్పి ఉంచేలా ఉందో, లేదో చూసుకోవాలి. మాస్క్ జారిపోకుండా చెవులకు తగిలించే హ్యాంగర్ల ఎలాస్టిసిటీని పరీక్షించాలి. మాస్క్ ధరించేటప్పుడు, తీసేటప్పుడు వాటి హ్యాంగర్లనే తాకేలా పిల్లలకు శిక్షణ ఇవ్వాలి. పొరపాటున కూడా మాస్క్ ముందరి భాగాన్ని చేతులతో తాకకూడదని పిల్లలకు చెప్పడం అవసరం.

**ఈ జాగ్రత్తలు కీలకం**

పెద్దలతో పాటు పిల్లలు కూడా కొవిడ్ గురించి వింటున్నారు, చూస్తున్నారు. అయినా ఆ ఇన్ఫెక్షన్ కలిగించే ఆరోగ్య నష్టాలను వారికి వివరించడం పెద్దల బాధ్యత. ఎందుకు మాస్క్ ధరించడం అవసరమో, సామాజిక దూరం ఉపయోగాలేంటో పిల్లలకు అర్థమయ్యేలా వివరించాలి.

ఆరుబయట ఆడుకునే సమయాల్లో పిల్లలతో సన్నిహితంగా మెలగవద్దని పిల్లలకు చెప్పాలి

తినుబండారాలను తోటి పిల్లలతో పంచుకోవద్దని చెప్పాలి.

ఆరుబయట ఆటలే తప్ప, తలుపులు, కిటికీలు మూసి ఉన్న ఇరుకు గదుల్లో ఆటలు ఆడుకోకుండా చూడాలి.

తోటి పిల్లలతో అన్ని సందర్భాల్లో భౌతిక దూరం పాటించడం అవసరమని చెప్పాలి.

వీలైనంతవరకూ పుస్తకాలు, పెన్నులు, బొమ్మలు, ఆటవస్తువులను తోటి పిల్లలతో పంచుకోకూడదని చెప్పాలి.

**ఇల్లే బడి!**

ఆన్‌లైన్ పాఠాలు మరికొంత కాలం పాటు కొనసాగబోతున్నాయి. దాంతో కంప్యూటర్లతో పిల్లలు గడిపే వేళలు పెరుగుతాయి. పెరిగే స్క్రీన్ టైమ్ ప్రభావాలు పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీయకుండా ఉండాలంటే తల్లితండ్రులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

యాంటీగ్లేర్: ఏ వయసు పిల్లలైనా ఆన్‌లైన్ పాఠాలు హాజరయ్యే సమయంలో తప్పనిసరిగా యాంటీగ్లేర్ కళ్లజోడు ధరించేలా చూసుకోవాలి. కళ్లు మండుతున్నట్టు చెప్పినా, నీరు కారుతున్నట్టు గమనించినా కళ్లు శ్రమకు గురవుతున్నాయని గ్రహించాలి. కళ్లు ఆర్పకుండా ఎక్కువ సమయం స్క్రీన్లను చూడడం వల్ల కనుగుడ్లు పొడిబారతాయి. కాబట్టి తరచుగా కళ్లు ఆర్పడం మర్చిపోవద్దని పిల్లలకు చెప్పాలి.

ఒకే ప్రదేశం: డెస్క్‌టాప్, ల్యాప్‌టాప్ ఎలాంటి కంప్యూటర్ వాడుతున్నా, ఆన్‌లైన్ పాఠాలకు హాజరయ్యే ప్రదేశం ఒకటే ఉండాలి. అలాగే కంప్యూటర్ టేబుల్, కుర్చీల ఎత్తులు సరి చూసుకోవాలి. పిల్లలు అవసరానికి మించి తలను ముందుకు చాపి పాఠాలు వింటున్నా, అవసరానికి మించి జారిగిలబడి కూర్చున్నా శరీర భంగిమల్లో తేడాలు చోటుచేసుకుని మెడ, భుజాల్లో నొప్పులు తలెత్తవచ్చు.

నియమిత వేళలు: ఇంటిపట్టున ఉంటున్నా, బడి వేళల్లో భోజన సమయాలనే కొనసాగించాలి. బడికి వెళ్లే రోజుల్లో ఎలా సమయపాలనతో నడుచుకున్నారో దాన్నే ఇంట్లో కూడా పిల్లలు కొనసాగించేలా చూడాలి.

ఆహారం: ఇంటిపట్టున ఉంటున్న పిల్లల కోసం చిరుతిళ్లు అందుబాటులో ఉంచడం సహజం. అయితే వాటితో కడుపు నింపుకుంటూ పిల్లలు భోజనాలను మానేయకుండా చూసుకోవాలి. ఆకుకూరలు, కనీసం ఐదు రకాల కూరగాయలు, పళ్లు ప్రతి రోజూ ఆహారంలో ఉండేలా చూసుకోవాలి. మరీ ముఖ్యంగా ఆన్‌లైన్ ఆర్డర్లకు పిల్లలను దూరంగా ఉంచాలి.

వ్యాయామం: పిల్లలకు ఆటలతో వ్యాయామం దక్కుతుంది. అయితే ఇంట్లో ఆటలకు వీలుండదు కాబట్టి స్కిప్పింగ్, స్పాట్ జాగింగ్ లాంటి వ్యాయామాలు చేయించాలి. వీలైతే పిల్లల వ్యాయామాల్లో పెద్దలూ పాల్గొనాలి.

ఇండోర్ గేమ్స్: ఔట్‌డోర్ గేమ్స్ ద్వారా కొవిడ్ వ్యాపించే అవకాశాలు తక్కువ. కాబట్టి ఆటల విషయంలో వాటికే ప్రాధాన్యం ఇవ్వాలి.

సొంత వాహనాలు: సొంత కారు ఉంటే, దాన్ని ఇతరులకు అరువివ్వడం లాంటివి చేయకూడదు. కుటుంబసభ్యులు మినహా, ఇతరులకు కారులో చోటు కల్పించకపోవడమే ఉత్తమం. అలాగే క్రమంతప్పక కారు లోపలి భాగాలను శుభ్రం చేస్తూ ఉండడం కూడా అవసరమే!

**ఈ మాస్కులు ఉత్తమం**

పిల్లలకు డిస్పోజబుల్ సర్జికల్ మాస్క్ లేదా మెల్ట్ గ్లోన్ లేయర్ కలిగిన మూడు పొరల క్లాత్ మాస్క్ వాడాలి. సర్జికల్ మాస్కుల్లో వైరస్‌ను అడ్డుకోగలిగే మెల్ట్ గ్లోన్ లేయర్ ఉంటుంది. ఒకవేళ క్లాత్ మాస్క్ వాడాలనుకుంటే, మెల్ట్ గ్లోన్ లేయర్ కలిగి ఉండే, మూడు పొరల మాస్క్‌నే పిల్లలు ధరించేలా చూసుకోవాలి. ఊపిరి వల్ల మాస్క్ లోపల తేమ చేరి, ఫంగస్, ఇతరత్రా సూక్ష్మక్రిములు పెరిగే వీలు కూడా ఉంటుంది. పైగా సూక్ష్మక్రిములు చేరడం వల్ల పిల్లలకు ఊపిరి పీల్చుకోవడంలో కూడా ఇబ్బంది కలుగుతుంది. కాబట్టి మళ్లీ మళ్లీ వాడే వీలున్న క్లాత్ మాస్క్‌లను తప్పనిసరిగా ప్రతి రోజూ శుభ్రం చేయాలి.

**త్వరలో పిల్లల వ్యాక్సిన్**

పెద్దలతో సమానంగా పిల్లలకూ కొవిడ్ వ్యాక్సిన్ త్వరలో అందుబాటులోకి రానుంది. ఈ దిశగా ఇప్పటికే ప్రయోగాలు మొదలయ్యాయి. ఇప్పటికే అమెరికాలో 12 నుంచి 18 ఏళ్ల పిల్లల కోసం ఫైజర్, మోడర్నా వ్యాక్సిన్‌లను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాలు మొదలయ్యాయి. 3 నుంచి 12 ఏళ్ల మధ్య పిల్లలకు కూడా వ్యాక్సిన్ ట్రయల్స్ మొదలయ్యాయి. అక్టోబర్‌కి ట్రయల్స్ ముగిసి, ఫలితాలు వెల్లడయ్యే అవకాశాలు ఉన్నాయి. మన దేశంలో కూడా భారత్ బయోటెక్‌లో పిల్లల వ్యాక్సిన్ ప్రయోగాలు నడుస్తున్నాయి. ఈ ఫలితాలు కూడా అక్టోబరుకు వెల్లడవుతాయి. ఆ ఫలితాలను బట్టి దుష్ప్రభావాలు లేవని నిర్ధారించుకున్న వెంటనే ఈ వ్యాక్సిన్లు పిల్లలకు అందుబాటులోకి వస్తాయి.

**ఎంతో కాలం సాగదు**

వందేళ్ల క్రితం ఇన్ఫ్లుయోంజా ఎపిడమిక్‌ను ఎదుర్కొన్నాం. ఇది కూడా ఒకదానివెంట ఒకటిగా నాలుగు వేవ్‌ల రూపంలో వేధించి, నెమ్మదిగా సద్దుమణిగిపోయింది. కాబట్టి కరోనా వైరస్ విస్తృతి కూడా ఇదే తరహాలో సద్దుమణిగే వీలూ లేకపోలేదు.

**అది అపోహ**

రాబోయే థర్డ్ వేవ్ పిల్లలే లక్ష్యంగా దాడి చేస్తుందనే వార్తలు వింటున్నాం. కానీ ఇది నిజం కాదు. నిజానికి మొదటి, సెకండ్ వేవ్స్‌లో కూడా 8% నుంచి 10% మంది పిల్లలు కొవిడ్ బారిన పడ్డారు. మున్ముందు కూడా ఇదే తరహా పరిస్థితి ఉండవచ్చు. అంతే తప్ప పిల్లలే ఎక్కువగా ప్రభావానికి గురవుతారు అనేది అపోహ మాత్రమే!

**డెల్టా ప్లస్ వేరియెంట్‌తో భయం వద్దు!**

డెల్టా వేరియెంట్ కొవిడ్ సెకండ్ వేవ్‌కు కారణం. ఈ వేరియెంట్ గత ఏడాది దాడిచేసిన వైరస్ కంటే తీవ్రమైనది. మొదటి వేవ్‌లో 20 లేదా 30 నిమిషాలు కొవిడ్ సోకిన వ్యక్తితో గడిపినప్పుడే ఇతరులకు వైరస్ వ్యాప్తి ఉండేది. కానీ సెకండ్ వేవ్ వైరస్ తత్వం వేరు. ఈ డెల్టా వైరస్ అంతకంటే తక్కువ సమయంలోనే వ్యాప్తి చెందుతోంది. కుటుంబంలో ఒక్కరికి సోకినా, త్వరితంగా కుటుంబం మొత్తానికీ సోకుతోంది. మున్ముందు రాబోతున్న థర్డ్ వేవ్‌లో వైరస్ మునుపటి వైరస్‌ల మిశ్రమ వేరియెంట్. దీని పేరు డెల్టా ప్లస్. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో వెలుగు చూస్తున్న డెల్టా ప్లస్ వేరియెంట్ తత్వం గురించిన పూర్తి సమాచారం అందుబాటులో లేదు. అయితే వ్యాధి నిరోధకశక్తిని దాటుకుని మరీ వ్యాధి గ్రస్థం చేసే సామర్థ్యం కొంతవేరకు ఈ వైరస్‌కు ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కాబట్టి మరింత అప్రమత్తంగా నడుచుకోవాలి.



## పిల్లలు మాస్క్ పెట్టుకోకపోతే...

కరోనా తీవ్రత కాస్త తగ్గినా మాస్క్ వాడకం తప్పనిసరి. అయితే కేంద్రప్రభుత్వం మాత్రం ఐదేళ్లలోపు చిన్నారులకు ముఖాన్ని పూర్తిగా కవర్ చేసి ఉండటం మంచిది కాదంటుంది. అలా చేస్తే శ్వాస సమస్య వచ్చి కళ్లు తిరిగి పడిపోయే అవకాశం ఉంటుందని చెబుతోంది. ఇలాంటి తరుణంలో చంటిపిల్లలకు మాస్క్ పెట్టాలా లేదా అనే సందేహం చాలా మందిలో ఉంది.

ఇంటినుంచి బయటకు వస్తే.. పెద్దపిల్లలకు మాస్క్ ఉంటుంది, చంటిపిల్లలకు మాత్రం మాస్క్ ఉండకపోవటం గమనిస్తుంటాం. చంటిపిల్లలకు మాస్క్ ఉండదు. ఎందుకంటే.. మాస్కు పెట్టినా వారు క్షణాల్లో తీసి విసిరేస్తారు. మళ్ళీ బలవంతంగా మాస్క్ పెడితే మాత్రం గుక్క తిప్పుకోకుండా ఏడుస్తారు. అయితే ఇలాంటప్పుడు ఏమి చేయాలి అన్నది తల్లిదండ్రులకు తోచదు. మాస్కులు కుట్టించినా, గాలి ధారాళంగా వచ్చే మాస్కులు పెట్టినా పిల్లలకు అవి నచ్చవు. ఒక విధమైన ఇబ్బందికి గురవుతారు. పిల్లలను తీసుకుని ఫంక్షన్లకో, షాపింగ్‌కో వెళ్లినపుడు సమూహంలో ఎంత జాగ్రత్తగా ఉన్నా బ్యాక్టీరియా, వైరస్ ప్రభావాలను తగ్గించలేం. అలాంటప్పుడు అమ్మానాన్నలు కొన్ని మెలకువలు పాటించాల్సిందే.

నెలల బిడ్డ అయితే బేబీ క్యారియర్‌లో అయినా తీసుకెళ్లాలి. లేకపోతే బిడ్డ ముఖాన్ని తల్లి తన వైపునకు తిప్పుకోవాలి. వీలైనంతగా తల్లి శరీరానికి దగ్గరగా ఉండాలి.

పిల్లలను కారులో తీసుకెళితే బిడ్డచుట్టూ క్యాబ్‌లలోగా ప్లాస్టిక్ కవర్ ప్రొటెక్టర్ ఉండాలి.

పొరబాటున కూడా చిన్నారుల దగ్గరకు ఇతరులు వచ్చినా తాకనివ్వరాదు. మీటరు దూరంలో ఉండేట్లు చూసుకోవాలి. దూరం నుంచే మాట్లాడటం మంచిది. వీలైనంతగా ముందస్తు జాగ్రత్తగా పిల్లలను బయటకు తీసుకెళ్లకపోవడమే మంచిది. మూడు సంవత్సరాల పిల్లలకు ఇష్టమైన బొమ్మలుండే మాస్కులు కొనాలి. అప్పుడే మాస్కులపై ఆసక్తి పెరుగుతుంది. అవి కూడా చెవులకు కంఫర్ట్‌గా ఉన్నాయా.. రెండు లేదా మూడు పొరలున్నాయా.. అసలు గాలి పీల్చుకోవటానికి అనుకూలంగా ఉన్నాయా.. అనేది చూసుకోవడం తప్పనిసరి.

## పిల్లల ఆరోగ్యానికి మార్గాలివే



పిల్లల్లో వ్యాధినిరోధకశక్తి తగ్గడం మూలంగా పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. వాటికి పరిష్కారాలు ఆయుర్వేద వైద్య విధానంలో ఉన్నాయి.

**జీర్ణసంబంధ సమస్యలు**

ఆకలి తగ్గడం, ఊబకాయం, విరేచనం పలుచగా, పలుమార్లు అవడం, మలబద్ధకం, ఆహార సంబంధ అలర్జీలు, బలహీనత, అలసట వంటివి జీర్ణసంబంధ సమస్యల లక్షణాలు. ఈ కోవకు చెందినవారికి కరివేపాకు కారం, సొంఠి కారం, సంప్రదాయ పచ్చళ్లు రోజూ ఆహారంలో ఉండేలా చూసుకోవాలి. కాలాలనుగుణ ఫలాలు, మజ్జిగ ఆహారంలో ఉండేలా చూసుకోవాలి. సూర్యాస్తమయం లోపు వండిన ఆహారం వల్ల జీర్ణ సంబంధ సమస్యలు తగ్గుతాయి.

అగ్నితుండివటి: ఆకలి లేకపోవడం, ఆహారం తినాలనే కోరిక తగ్గడం మొదలైన సమస్యలకు ఈ ఔషధాన్ని ఉదయం, సాయంత్రం ఒక మాత్ర చొప్పున తీసుకోవాలి.

ఆరోగ్యవర్ధిని వటి: ఆహారం తింటున్నా, తరచూ ఏదో ఒకటి తినాలనే కోరిక కలగడం, ఎప్పుడూ నీరసంగా ఉండడం లాంటి లక్షణాలు ఉంటే, రెండు మాత్రల చొప్పున ఉదయం, సాయంత్రం భోజనం తర్వాత తీసుకోవాలి.

మహా సుదర్శన కాడ: విరోచనం గట్టిగా అవడం, అవకపోవడం, ఆహార సంబంధ అలర్జీలు ఉన్నవారు ఈ ఔషధాన్ని నీళ్లతో కలిపి ఉదయం, సాయంత్రం 10 మి.లీ తీసుకోవాలి. మహా సుదర్శన ఘనవటి వయసును బట్టి ఉదయం, సాయంత్రం ఒకటి లేదా రెండు మాత్రల చొప్పున ఆహారం తర్వాత తీసుకోవాలి.

బిల్వజిల్: విరోచనం సరిగా కాని వారు, కొద్ది కొద్దిగా పలుచని విరోచనం అయ్యేవారు, పొత్తికడుపులో, బొడ్డు దగ్గర నొప్పితో బంక విరోచనాలు అయ్యేవారు వయసును బట్టి ఒకటి లేదా రెండు మాత్రలు భోజనం తర్వాత తీసుకోవాలి.

గృహవైద్యం: విరోచనం పలుచగా అయ్యేవారు ఒక స్పూను మెంతులను పెరుగుతో కలిపి నమలకుండా మింగాలి. ఆవాలు ఇనుప మూకుడులో వేయించి, ఒక కప్పు నీళ్లు కలిపి తాగాలి. విరోచనం సరిగా కాని వారు భోజనం తర్వాత గులాబీలతో చేసిన గుల్కంద్ తింటే విరోచనం సాఫీగా అవుతుంది.

## పిల్లల్లో రోగనిరోధకశక్తి ఎక్కువే

కొవిడ్ సమయంలో యువత, పెద్దలు అధికంగా వ్యాధి ప్రభావానికి గురయ్యారు. అయితే పిల్లలు మాత్రం పెద్దవారితో పోలిస్తే సేఫ్. ఇందుకు కారణం పిల్లల్లోని అద్భుతమైన వ్యాధినిరోధకశక్తి కారణమని నిపుణులు అంటున్నారు.



పిల్లల్లోకి వైరస్ వెళ్తూనే వారిలోని రోగనిరోధకశక్తి అధికంగా ఉండటం వల్ల వెంటనే తెల్లరక్తకణాలు ఆ వైరసను అంతమొందిస్తున్నాయి. ఇలా వేగంగా స్పందించే గుణముండటం వల్లనే పిల్లలు వ్యాధిబారిన పడలేదు. పిల్లల్లోని టీ సెల్స్ స్పందించే విధానం వల్ల కొవిడ్ వైరస్ ఆటలు సాగలేదు అంటున్నారు వైరాలజిస్టులు. ఆస్ట్రేలియాలో ముర్డోక్ చిల్డ్రన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చేసిన ఓ సర్వే ఇటీవలే వచ్చింది.

పిల్లల్లోని వ్యాధినిరోధకశక్తి ఎక్కువగా ఉండటం వల్ల కరోనా వైరస్ బారినపడలేదు. ఒకవేళ పడినా తొందరగా కోలుకున్నారు. పిల్లలు, పెద్దల రక్తాన్ని తీసుకుని పరిశోధన చేస్తే పిల్లల నిరోధకశక్తి ఎక్కువ ఉండడానికి కారణం వారిలోని ప్రత్యేకమైన తెల్లరక్తకణాలే కారణం. న్యూట్రోఫిల్స్‌తో పాటు మోనోసైట్స్ లాంటివి సహజంగా ఉండటం వల్ల కరోనా వైరసతో పోరాడి గెలిచాయి. అందుకే పెద్దలతో పోలిస్తే పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి ఎక్కువే అని నిపుణులు అంటున్నారు.

## మృదువైన పాదాల కోసం...



పాదాల పగుళ్లు కొందరిని చాలా ఇబ్బందిపెడతాయి. అయితే చిన్న చిన్న చిట్కాలతో వాటిని సులభంగా దూరం చేసుకోవచ్చు. పాదాల పగుళు పోవాలంటే ఇలా చేయాలి...అరటిపండు న్యాచురల్ మాయిశ్చరైజర్‌గా ఉపయోగపడుతుంది. చర్మం పొడిబారడాన్ని తగ్గిస్తుంది. రెండు అరటిపండ్లను మెత్తగా చేసి పాదాలకు రాయాలి. అరగంట తరువాత నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. రెండు వారాల పాటు ఇలా చేస్తే పగుళ్లు తగ్గిపోతాయి. ఒక టబ్‌లో కొన్ని గోరువెచ్చటి నీళ్లు తీసుకుని అందులో ఒక కప్పు తేనె వేయాలి. అందులో పాదాలు పెట్టి ఇరవై నిమిషాల పాటు నెమ్మదిగా పాదాలపై మర్దన చేయాలి. తరువాత పాదాలను పొడిగుడ్డతో తుడిచి మాయిశ్చర్ రాసుకోవాలి. గోరువెచ్చని నీటిలో పావుగంటపాటు పాదాలను పెట్టి తరువాత పొడిగుడ్డతో తడుచుకోవాలి. తరువాత ఒక టీస్పూన్ వ్యాజిలైన్‌లో నాలుగైదు చుక్కల నిమ్మరసం వేసి పాదాలకు రాసుకుని సాక్స్ ధరించి పడుకోవాలి. రోజూ ఇలా చేయడం వల్ల పాదాల పగుళ్లు దూరమవుతాయి. పాదాలను గోరువెచ్చటి నీళ్లలో పదినిమిషాలు పెట్టాలి. తరువాత రెండు టేబుల్‌స్పూన్ల బియ్యప్పిండి, ఒక టీస్పూన్ తేనె, నాలుగైదు చుక్కల వెనిగర్‌ను పేస్టులా చేసి పగుళ్లు ఉన్న చోట స్క్రబ్ చేయాలి. వారంలో రెండు, మూడు సార్లు ఇలా చేస్తే ఫలితం ఉంటుంది.

## బ్యూటీ మచ్చలు పోవాలంటే...



ముఖంపై మచ్చలు ఉంటే చూడటానికి బావుండదు. ఈరోజుల్లో చాలామందికి చర్మ సమస్యల్లో పిగ్మెంటేషన్ అధికంగా ఉంటోంది. మెలనిన్ ఉత్పత్తి అధికమైనపుడు చర్మం మీద ఎక్కడైనా ఈ సమస్య రావొచ్చని అంటున్నారు వైద్యులు. హార్మోన్ల అసమతౌల్యం, వయసు, కిందపడినపుడు, మంట వల్ల కూడా ముఖంపై మచ్చలు వస్తాయి. ఈ పిగ్మెంటేషన్ సమస్యను తొలగించుకోవాలంటే కొన్ని సహజమైన రెమిడీలున్నాయి. మునగాకుల రసంలో విటమిన్ ఇ ఉంటుంది. తేయాకు రసం నల్లటి మచ్చలను తొలగిస్తాయి. ఈ రెంటి మిశ్రమంతో పిగ్మెంటేషన్ సమస్యను అరికట్టవచ్చు. ఉదయాన్నే నిద్రలేచాక మూడు నాలుగు చుక్కల మునగాకు రసం, రెండు చుక్కల తేయాకు రసం బాగా కలిపి ముఖానికి పూయాలి. ఓ గంట తర్వాత ముఖాన్ని శుభ్రపరచుకోవాలి. ఇలా ప్రతిరోజూ చేస్తే నల్లటి మచ్చలు మాయమవుతాయి. పిగ్మెంటేషన్ అధికంగా ఉంటే అలొవెరా జెల్‌ను నిద్రపోయే ముందు ముఖానికి పూర్తిగా అప్లై చేసుకోవాలి. ఉదయాన్నే గోరువెచ్చటి నీటితో శుభ్రపరచాలి. ఇలా రోజూ చేస్తే చక్కని ఫలితం ఉంటుంది. ఇలాగే దూదితో ప్రతిరోజూ రెండుసార్లు ముఖానికి పాలను పట్టిస్తే ముఖం తాజాగా కనిపిస్తుంది. టొమాటో సగానికి కోసి ఆ సగం ముక్క మీద కాస్త చక్కెర వేసి ముఖంపై ఉండే మచ్చలపై రుద్దాలి. స్క్రబ్‌లా ఉపయోగించాలి. ఓ గంట తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడిగేయాలి. లేకుంటే రాత్రిపడుకునేప్పుడు రోజ్ వాటర్‌ను ముఖానికి అప్లై చేస్తే మచ్చల సమస్య పోయి ముఖం కాంతివంతంగా తయారవుతుంది.



## మజిలీ అమ్మాయి ఇన్నాళ్లు ఏమైపోయిందో కానీ



మజిలీ చిత్రంలో నాగచైతన్య సరసన నటించింది దివ్యాన్ష కౌశిక్. నటించిన తొలి సినిమాతోనే తెలుగు యువతకు పిచ్చిగా నచ్చేసింది ఈ నార్త్ బ్యూటీ. చైతన్య ప్రేమికురాలిగా ఘాటైన రొమాంటిక్ సన్నివేశాల్లో నటించింది. పెదవి ముద్దులు సహా వేడెక్కించే రొమాంటిక్ సన్నివేశాల్లో తనదైన పెర్ఫామెన్స్ తో కట్టి పడేసింది. మజిలీ ఘన విజయంలో దివ్యాన్ష ఒక భాగం అనడంలో సందేహమేం లేదు. సమంత ఓవైపు ఎంత అద్భుతంగా ఎమోషనల్ గా నటించిందో దివ్యాన్ష అంతే బ్యూటిఫుల్ గా లవ్ లీగా తెరపై నిండుతనం తెచ్చింది. అయినా .. ఎందుకనో ఈ అమ్మడికి తెలుగు చిత్రసీమలో ఆశించినన్ని అవకాశాలు రాలేదు. విజయం దక్కినా బ్యాక్ టు బ్యాక్ సంతకాలు చేయలేదు. ఇటీవల ఈ బ్యూటీ హైదరాబాద్ ని వదిలి చెన్నై కి షిఫ్ట్ అయిపోయిందని ప్రచారమైంది. తమిళంలో సిద్ధార్థ్ సరసన టక్కర్అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా విజయం సాధిస్తే తనకు కోలీవుడ్ కెరీర్ బావుంటుందని ఆశిస్తోందట. ఇకపోతే ఇంతలోనే దివ్యాన్ష సడెన్ గా మాస్ మహారాజా రవితేజ సరసన నటిస్తూ షాకిచ్చింది. రవితేజ - దివ్యన్షా కౌశిక్ కొత్త చిత్రం షూటింగ్ ను ఆంధ్రప్రదేశ్ లోని పాపులర్ హిల్ స్టేషన్ అయిన హార్సిలీహిల్స్లో ప్రారంభించారు. ఓ వైపు చిటపట చినుకులు పడుతుంటే మరోవైపు ఈ చల్లని వాతావరణంలో మాస్ రాజా చెలికత్తెతో వేడెక్కించేస్తున్నారు. హర్షిలీ హిల్స్ గిలిగింతల వెదర్ లో దివ్యాన్షను అలా కౌగిలించుకుని ఎంత చక్కగా రొమాన్స్ చేస్తున్నారో రాజా! సరైన టైమింగుతో ఈ జంటపై దర్శకుడు కొన్ని వేడెక్కించే రొమాంటిక్ సన్నివేశాలను తీస్తున్నారని అర్థమవుతోంది. ఈ చిత్రంలో రవితేజ ఒక మండల రెవెన్యూ అధికారిగా కనిపిస్తారని సమాచారం. చిత్తూరు నేపథ్యంలో ఆద్యంతం సోసియో పొలిటికల్ కథాంశంతో సినిమా సాగుతుంది. ఈ చిత్రానికి శరత్ మండవ దర్శకత్వం వహిస్తున్నారు. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు.

## బాలీవుడ్ లో మకాం వేయడానికి పాన్ ఇండియా స్టార్స్ పాట్లు..!



ప్రస్తుతం టాలీవుడ్ స్టార్స్ అందరి ఫైనల్ డెస్టినేషన్ బాలీవుడ్ గా మారింది. క్రేజ్ - ఇమేజ్ తో సంబంధం లేకుండా స్టార్ హీరోహీరోయిన్లతో పాటుగా చిన్న హీరోలు కూడా పాన్ ఇండియా మార్కెట్ పై దృష్టి సారిస్తున్నారు. వరుసగా అందరూ మల్టీలాంగ్వేజ్ సినిమాలు చేస్తున్నారు. ప్రభాస్ - ఎన్టీఆర్ - రామ్ చరణ్ - విజయ్ దేవరకొండ - అల్లు అర్జున్ - కళ్యాణ్ రామ్ - సందీప్ కిషన్ - ఆది సాయికుమార్.. ఇలా ప్రతి ఒక్కరూ పాన్ ఇండియా సినిమాలు లైన్ లో పెట్టారు. ప్రభాష్ - నాగ చైతన్య వంటి వారు స్ట్రెయిట్ హిందీ సినిమాలు చేస్తుంటే.. సమంత - రష్మిక వంటి హీరోయిన్లు కూడా ఇప్పుడు బాలీవుడ్ పై ఫుల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో సినిమాల విషయమై మన స్టార్స్ కి హైదరాబాద్ టూ బాంబే రాకపోకలు బాగా పెరిగిపోయాయి. సినిమా షూటింగ్ లు కూడా ముంబైలోనే ప్లాన్ చేస్తుండటంతో రెగ్యులర్ గా అక్కడికి వెళ్లాల్సి వస్తోంది. వెళ్లిన ప్రతిసారీ హోటల్లో గడపాల్సి వస్తోంది. దీంతో ఇప్పుడు టాలీవుడ్ స్టార్స్ అందరూ బాలీవుడ్ లో గూడు ఏర్పరచుకోవాలని చూస్తున్నారు. ఫ్యూచర్ లో మరిన్ని పాన్ ఇండియా సినిమాలు చేయాలని కోరుకుంటున్న ప్రతీ స్టార్ ముంబైలో ఫ్లాట్స్ తీసుకునే ప్లాన్స్ లో ఉన్నారని తెలుస్తోంది. ఇటీవలే బాలీవుడ్ లో అడుగుపెట్టిన లక్కీ బ్యూటీ రష్మిక మందన్న.. ఇప్పటికే ముంబైలో ఒక ఖరీదైన ఫ్లాట్ తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం రెండు బాలీవుడ్ ప్రాజెక్టులలో నటిస్తున్న ఈ బ్యూటీ.. అక్కడే పాగా వేయాలని చూస్తోంది. ఈ క్రమంలో ఆమెకు ఓ ఇల్లు అవసరమైంది. ఇదే క్రమంలో రామ్ చరణ్ ముంబైలో ఓ బంగ్లా కొన్నారనే వార్తలు గత కొన్ని రోజులుగా నెట్టింట్లో తెగ చక్కర్లు కొడుతున్నాయి. ముంబైలోని ఖార్ ప్రాంతంలో విలాసవంతమైన బీచ్ సైడ్ ఇంటిని రామ్ చరణ్ - ఉపాసన దంపతులు కొనుగోలు చేశారని సమాచారం. చెర్రీ - ఉప్సీ కలిసి రీసెంటుగా గృహ ప్రవేశం కూడా చేసినట్లు బీ టౌన్ వర్గాలు చెబుతున్నాయి. ఉన్నట్టుండి మెగా వారసుడు బాంబేలో ఇల్లు కొనడానికి ప్రత్యేకమైన కారణం ఉందని అంటున్నారు. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో చరణ్ నటిస్తున్న 'ఆర్.ఆర్.ఆర్' చిత్రాన్ని బాలీవుడ్ లో భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్న సంగతి తెలిసిందే. దీని తర్వాత శంకర్ డైరెక్షన్ లో చేయబోయేది కూడా పాన్ ఇండియా మూవీనే. సినిమాతో నేషనల్ వైడ్ వచ్చే క్రేజ్ ని దృష్టిలో పెట్టుకుని చరణ్ ప్లాన్స్ చేసుకుంటున్నట్లు అర్థం అవుతోంది. అందుకే ముంబైలో ఇల్లు కొన్నాడని కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయితే దీనిపై మెగా ఫ్యామిలీ ఇంతవరకు స్పందించ లేదు. చరణ్ - ఉపాసన దంపతుల బాటలోనే అక్కినేని నాగచైతన్య - సమంత దంపతులు కూడా అడుగులు వేస్తున్నట్లు టాక్ నడుస్తోంది. త్వరలోనే ఈ స్టార్ కపుల్ కూడా ముంబైలో ఓ ఖరీదైన ఇంటిని కొనుగోలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల 'ది ఫ్యామిలీ మ్యాన్-2' వెబ్ సిరీస్ తో సామ్ నేషనల్ వైడ్ పాపులర్ అయింది. ఈ క్రమంలో బాలీవుడ్ లో వరుస అవకాశాలు వస్తున్నాయి. ఇప్పటికే 'శాకుంతలం' అనే పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేస్తోంది. 'సాకీ' పేరుతో ఫ్యాషన్ రంగంలోకి అడుగుపెట్టిన సామ్.. సినిమాలతో పాటుగా బిజినెస్ ని కూడా విస్తరించే ఆలోచనతో బాంబే కి మకాం మార్చాలని చూస్తోందట. మరోవైపు నాగచైతన్య సైతం ఇప్పుడు బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. అమీర్ ఖాన్ హీరోగా నటిస్తున్న 'లాల్ సింగ్ చద్దా' చిత్రంలో చైతూ కీలక పాత్రలో కనిపించనున్నాడు. అలానే పలు యాడ్ షూట్స్ కోసం చై హైదరాబాద్ - ముంబై ల మధ్య ప్రయాణం చేస్తున్నారు. ఇలా చై-సామ్ జంట ఓ వైపు సినిమా షూటింగులు.. మరోవైపు బిజినెస్ - బ్రాండ్ ఎండార్స్మెంట్స్ కోసం ముంబయిలో ఓ బంగ్లా కొనాలని చూస్తున్నారట. ఇప్పటికే ఆ దిశగా ప్రయత్నాల కూడా మొదలు పెట్టారని సమాచారం. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం నాలుగు పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ లైన్ లో పెట్టారు. ఇప్పటికే 'ఆదిపురుష్' 'సలార్' సినిమాల చిత్రీకరణ కోసం ఎక్కువ రోజులు ముంబైలోనే ఉండాల్సి వస్తోంది. ఫ్యూచర్ లో ప్రభాస్ చేసే ప్రతి ప్రాజెక్ట్ కూడా బాలీవుడ్ ని దృష్టిలో పెట్టుకునే చేస్తాడు. ప్రస్తుతం ముంబై వెళ్ళినప్పుడు హోటళ్లలో బస చేస్తున్న ప్రభాస్.. ఇప్పుడు అక్కడ కూడా ఒక విలాసవంతమైన ఇల్లు కొనుగోలు చేయాలనే ఆలోచన చేస్తున్నారట. 'లైగర్' సినిమా కోసం బాలీవుడ్ లోనే ఉంటున్న విజయ్ దేవరకొండ కూడా మకాం మార్చే అవకాశం ఉందని అంటున్నారు. ఎన్టీఆర్ - అల్లు అర్జున్ కూడా ఇకపై పాన్ ఇండియా ప్రణాళికలు రెడీ చేసుకుంటున్నారు కాబట్టి సినిమా షూటింగ్ లు ఇతరత్రా కారణాల దృష్ట్యా ముంబైలో ఫ్లాట్స్ తీసుకున్నా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. మరి రాబోయే రోజుల్లో ఎంతమంది టాలీవుడ్ స్టార్స్ బాలీవుడ్ కు మకాం మారుస్తారో చూడాలి.

## రవితేజకు కూడా ఓ సొంత బ్యానర్..!



ఈమధ్య కాలంలో ప్రతి హీరో కూడా సొంతంగా నిర్మాణ సంస్థలు ప్రారంభిస్తున్నారు. కొందరు తమ సన్నిహితులతో లేదా కుటుంబ సభ్యులతో బ్యానర్ లు ఏర్పాటు చేయించి ఆ బ్యానర్ ల్లో ఎక్కువగా సినిమాలు చేస్తూ ఉన్నారు. ఇతర నిర్మాణ సంస్థల్లో చేసినా కూడా తమ బ్యానర్ ను భాగస్వామ్యం చేస్తున్నారు. ఇప్పటి వరకు ఎంతో మంది స్టార్ హీరోలు అదే పద్దతిని ఫాలో అవుతున్నారు. ఇటీవల ఎన్టీఆర్ తన అన్న కళ్యాన్ రామ్ బ్యానర్ ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్ లో వరుసగా సినిమాలు చేసేందుకు సిద్దం అయ్యాడు. ఇతర నిర్మాతలతో కళ్యాణ్ రామ్ ను భాగస్వామ్యం చేస్తున్నాడు. ఇక ప్రభాస్ తన యూవీ క్రియేషన్స్ తో మరియు మహేష్ బాబు తన నిర్మాణ సంస్థను భాగస్వామ్యం చేస్తున్నాడు. ఇప్పుడు అదే దారిలో రవితేజ కూడా నడిచేందుకు సిద్దం అవుతున్నాడు అంటూ మీడియా వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. రవితేజ సొంతంగా నిర్మాణ సంస్థ ఏర్పాటు చేయకుండా తన మేనేజర్ శ్రీనివాస్ తో బ్యానర్ ఏర్పాటు చేయించాడు. రవితేజకు సుదీర్ఘ కాలంగా సన్నిహితంగా ఉంటూ వస్తున్న శ్రీనివాస్ పలు సినిమాల్లో కనిపించాడు కూడా. ఇప్పుడు ఆయన నిర్మాతగా మారేందుకు సిద్దం అయ్యాడు. రవితేజ ప్రోత్సాహంతోనే సినిమాను చేసేందుకు సిద్దం అయ్యాడు అనేది ప్రతి ఒక్కరికి తెలిసిన విషయం. ముందు ముందు తన సినిమాల నిర్మాణంలో శ్రీనివాస్ ను భాగస్వామ్యం చేసుకోవాలంటూ రవితేజ అడుగుతున్నాడట. శ్రీనివాస్ తనతో సుదీర్ఘ కాలంగా ఉన్నందుకు ఆయనకు సాయం చేయడంతో పాటు తనకు కూడా లాభంగా రవితేజ భావిస్తున్నాడని తెలుస్తోంది. రవితేజ ప్రస్తుతం చేస్తున్న సినిమాల అన్ని విషయాలను కూడా శ్రీనివాస్ చూసుకుంటాడని.. డేట్ల నుండి పారితోషికం వరకు అన్ని రకాలుగా రవితేజకు సుదీర్ఘ కాలంగా తోడుగా ఉంటున్న శ్రీనివాస్ ను ప్రోత్సహిస్తూ నిర్మాతగా మార్చేందుకు రవితేజ తీసుకున్న నిర్ణయం అభినందనీయం అంటూ మీడియా వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. ముందు ముందు ఇతర హీరోల మాదిరిగా రవితేజ కూడా తన సొంత బ్యానర్ గా శ్రీనివాస్ బ్యానర్ ను మార్చుకుని వరుసగా అందులోనే సినిమాలు చేస్తాడేమో అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు కూడా అంటున్నారు. బయట బ్యానర్ లో సినిమా చేసినా కొంత మేరకు పార్టనర్ షిప్ ను కలిగి ఉండేలా ముందస్తు ఒప్పందం చేసుకుంటున్నారు. రవితేజ కూడా ముందు ముందు తన సినిమాలకు శ్రీనివాస్ ను ఒక నిర్మాతగా మార్చే అవకాశం ఉంటుందేమో చూడాలి. హీరోలు మరియు దర్శకుల ప్రోత్సాహంతో ఈమద్య కాలంలో పలువురు నిర్మాతలుగా మారారు. ఇప్పుడు రవితేజ సాయంతో శ్రీనివాస్ నిర్మాతగా మారి ఎంత మేరకు సక్సెస్ ను దక్కించుకుంటాడో చూడాలి.

## వైష్ణవ్ తేజ్ 'మెగా హీరో'లా అనిపించడట!



మెగా ఫ్యామిలీ నుండి ఎంతో మంది హీరోలు ఇప్పటికే ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు. ఇటీవల ఉప్పెన సినిమాతో హీరోగా వైష్ణవ్ తేజ్ పరిచయం అయ్యాడు. మెగా స్టార్.. పవర్ స్టార్ లకు మేనల్లుడు అయినా కూడా వైష్ణవ్ తేజ్ మాత్రం చాలా సింపుల్ గా ఉంటాడు అంటూ ఉప్పెన చిత్రంలో నటించిన పలువురు నటీనటులు మరియు సాంకేతిక నిపుణులు అంటూ ఉండేవారు. తాజాగా ఉప్పెన సినిమాలో నటించిన సీనియర్ నటుడు నాగ మహేష్ మాట్లాడాడు. వైష్ణవ్ తేజ్ తో ఒకే ఒక్క సీన్ ను నటించే అవకాశం వచ్చిందని.. అయినా కూడా ఆయన గురించి ఆ సమయంలోనే చాలా తెలుసుకున్నాను అంటూ చెప్పుకొచ్చాడు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో నాగ మహేష్ మాట్లాడుతూ.. వైష్ణవ్ తేజ్ మెగా ఫ్యామిలీకి చెందిన హీరో అయినా కూడా అలా అనిపించడు. మెగా ఫ్యామిలీ నుండి వచ్చినట్లుగా ఎక్కడ కూడా చూపించడు. ఆయన సెట్ లో ప్రతి ఒక్కరితో సరదాగా మాట్లాడటంతో పాటు ఎంతో గౌరవంగా చూసే వారు. సెట్ లో ప్రతి ఒక్కరితో కూడా వారి పేరు లేదా ఏదైనా రిలేషన్ తో పిలుస్తాడు. ప్రతి ఒక్కరి పేరును గుర్తు పెట్టుకుని మరీ వారి గురించి అడుగుతూ ఉండేవాడు. హీరోగా పెద్ద ఫ్యామిలీ నుండి ఎంట్రీ ఇచ్చినా కూడా వైష్ణవ్ తేజ్ అందుకు సంబంధించిన ఫీలింగ్స్ ను చూపించేవాడు కాదు. నేను మాత్రమే కాదు ఆయనతో ఉప్పెన సమయంలో వర్క్ చేసిన ప్రతి ఒక్కరు కూడా ఆయనకు గుర్తు. ఇప్పటికి కూడా ఆయన గుర్తు పట్టి పలకరిస్తూ ఉన్నాడని చెప్పుకొచ్చాడు. మెగా ఫ్యామిలీలో దాదాపు అందరు హీరోలు కూడా మెగా ఇమేజ్ ను పట్టించుకోకుండా అందరితో కలుపుగొలుపుగా ఉంటారు. ప్రతి ఒక్కరిని గౌరవిస్తూ ఇండస్ట్రీలో కష్టపడి పైకి వచ్చేందుకు ప్రయత్నిస్తూ ఉంటారు అనే టాక్ ఉంది. ఇండస్ట్రీలో కొత్తగా ఎంట్రీ ఇచ్చిన వారు బ్యాక్ గ్రౌండ్ లేని హీరోలు ఎంతగా అయితే కష్టపడతారో అంతే కష్టపడతారు. గోల్డెన్ స్పూన్ ఉంది కదా అని అతి చేయరు అంటూ కూడా టాక్ ఉంది. ఈ విషయంలో వైష్ణవ్ తేజ్ మరింత సింపుల్ గా ఉంటాడని నాగ మహేష్ వ్యాఖ్యలతో అర్థం అవుతుంది. ఇక వైష్ణవ్ తేజ్ రెండవ సినిమా క్రిష్ దర్శకత్వలో రూపొందింది. రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్ గా రూపొందిన ఆ సినిమా విడుదల తేదీ విషయంలో త్వరలో క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. ఇక మూడవ సినిమా ను తమిళ అర్జున్ రెడ్డి ని తెరకెక్కించిన గిరీశయ్య దర్శకత్వంలో చేస్తున్నాడు. ఆ తర్వాత సురేందర్ రెడ్డి దర్శకత్వంలో కూడా ఈయన చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. దాంతో పాటు ఉప్పెన దర్శకుడు బుచ్చి బాబు కూడా ఈయనతో మరో సినిమాను చేయాలని ఆశిస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. మెగా ఫ్యామిలీ అభిమానులు వైష్ణవ్ తేజ్ ను ప్రత్యేకంగా చూస్తున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com